ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
4.7.2025 శుక్రవారం Friday
సంపుటి (volume): 1 సంచిక (Issue): 33
పేజీలు : 16 Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana





02

## అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్

చికిత్స కోసం యశోదాలో చేరిక



# పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ ముందు

## అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం



- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బీజేపీ రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్


03

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు.


02

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

టీచర్ ప్రమోషన్ల గరిష్ట వయోపరిమితి పెంపు

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు


02

## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణం

- నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం
- వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం
- మండిపడ్డ బిజెపి ఎంపి డీకె అరుణ

03




## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

- ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
- వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

02

## పైరసీపై కఠిన చర్యలు

### ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్ :** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల

మిగతా 2 లో



## ఏసీబీ విచారణకు అరవింద్ కుమార్

.. వివరాలు 2లో

## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం


04

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది.



04

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు... పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

భారత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు.


04

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్

## చికిత్స కోసం యశోదాలో చేరిక



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

## టీచర్ ప్రమోషన్ల గరిష్ట వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, జులై 3 :** అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

# గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

## ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ

## వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,జులై 3 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# పైరసీపై కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లనైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# పెట్టుబడుల ఆకర్షణలో ముందు

## అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం

## దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం

## ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది

## డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ


## మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్



**రంగారెడ్డి,జులై 3 :** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబు తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడు లను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబా ద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించు కున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తు న్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపా రం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాం అని సీఎం తెలిపా రు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉం దని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తు లు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తుల ను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

## ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# ముందునుంచీ ప్రజల మనిషినే



## సమస్యల పరిష్కారం కోసం నాదగ్గరకు వస్తారు

## నాబిడ్డ రాజజకీయం గురించి ఆమె అభీష్టానికే

## పేదలు, బిసిల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా

## కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక

## మీనాక్షి ముందుకు కొండా దంపతులు

**హైదరాబాద్,జులై3 :** తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, మురళీ కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జీ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు.

# ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

## హాజరైన అరవింద్ కుమార్

**హైదరాబాద్,జూలై3 :** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందకపోవడం.. తదుపరి మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

ప్రజా
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 4 జూలై 2025 హైదరాబాద్


# బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

**ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బీజేపీ రావాలి**
**రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి**
**17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి**
**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్**




**హైదరాబాద్,జూలై 3:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి-బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేదనలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా

**ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు**



**హైదరాబాద్,జులై 3 :** ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై తీవ్రంగా పరిగణిస్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## ప్రభుత్వ అసమర్థతతో యూరియా కొరత

**నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం**
**వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం**
**మండిపడ్డ బిజెపి ఎంపి డీకే అరుణ**



**హైదరాబాద్,జులై 3 :** రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,31 6 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడించారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ డం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదు-రవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుంటోందన్నారు. స్థానిక ఎన్నికలు జరపలేకపోయిన కారణంగా ఆర్థిక సంఘం నిధులు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా సమ-ర్థంగా పంపిణీ చేయలేక రైతులను ఇబ్బందుల్లో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా గత 10 ఏళ్లలో రూ.12.5 లక్షల కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఖర్చు చేసిందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణలో మూతబడ్డ రామగుండం ఫెర్టిలైజర్ ప్లాంట్‌ను రూ.6,338 కోట్లతో పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించిందన్నారు. ఇవన్నీ మోడీ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంపి డికె అరుణ అన్నారు.

## బెడిసికొట్టిన పసికందు అమ్మకం వ్యవహారం

**డబ్బుల దగ్గర తేడా రావడంతో పోలీసులకు తల్లి ఫిర్యాదు**

**నిజామాబాద్,జూలై 3 :** నవ మాసాలు మోసి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఓ తల్లి ఆ పసి కందును అమ్మకానికి పెట్టింది. పురిటి నొప్పుల బాధ తగ్గక ముందే ఆ పసి కందును తన పొత్తిళ్లు దూరం చేసింది. కానీ బేరం బెడిసి కొట్టడంతో కన్న తల్లి ఎదురు తిరిగింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సాక్షిగా సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది గంటల వ్యవధిలో కథకు సుఖాంతం ఇచ్చారు. మొత్తం ఈ వ్యవహారంలో ప్రియుడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిజామాబాద్ నగరంలోని నాగారం మూడువందల క్వార్టర్స్‌లో ఉండే ఓ మహిళ డెలివరీ కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరింది. మూడు రోజుల క్రితం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లడానికి కొద్ది గంటల ముందే నవ మాసాలు మోసిన తల్లి ప్రియుడి ఒత్తిడితో కర్కషంగా మారింది. ఆ పసికందును అమ్మడానికి సిద్ధమైంది. ఓ ముఠాతో రెండు లక్షల రూపాయలకు విక్రయించడానికి ఒప్పందం చేసుకుంది. ఆమె ప్రియుడు నజీర్ మధ్యవర్తిత్వతం వహించాడు. పూలాంగ్‌కు చెందిన భార్యభర్తలు పసికందును కొనుగోలు చేశారు. అయితే రెండు లక్షలు ఇస్తామని నమ్మబలికిన ముఠా లక్ష రూపాయలు ఇచ్చి చేతులేత్తేసింది. దీంతో ఆ తల్లి ఎదురు తిరిగి జనరల్ ఆస్పత్రిలో సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. నేరుగా సమీపంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. జరిగిన తతంగాన్ని చెప్పి తన బిడ్డను తిరిగి ఇప్పించాల్సిందిగా కన్నీరుమున్నీరుగా విలపించింది. దీంతో హుటాహుటిన దిగిన పోలీసులు హైమదీబజార్‌కు చెందిన ముఠాతో పాటు పసికందును కొనుగోలు చేసిన వారిని సైతం అదుపులోకి తీసుకుంది. కొద్ది గంటలోపే కన్న తల్లి ఒడికి చేర్చారు.

## నైజీరియిన్‌ను పట్టుకుని మత్తు పదార్థాల స్వాధీనం

**హైదరాబాద్,జూలై 3 :** మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా ఆసిఫ్‌నగర్ లో భారీగా మత్తు పదార్థాలు బయటపడ్డాయి. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు నైజీరియన్‌ను వెంబడించి పట్టుకుని అరెస్ట్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి పోలీసులు వెంబండించారు. ఆసిఫ్ నగర్ లోనీ ఓ అపార్ట్‌మెంట్ లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎస్ఓటీ పోలీసులు ఆసిఫ్ నగర్ లోని ఓ ఫ్లాట్ లో సోదాలు నిర్వహించిన పోలీసులు మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దొరికిన మత్తు పదార్థాలను టెస్టింగ్ కు తరలించారు. మారేడుపల్లి, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై పలు కేసులు నమోదయ్యాయి. కేటుగాళ్లు కోర్టుకు హాజరవకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ మృతి



**సిద్దిపేట,జూలై 3 :** సిద్దిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ఆలయాల్లో విగ్రహాలు, ఆభరణాల చోరీ

**వరుస దొంగతనాలపై పోలీసుల నజర్**
**వలపన్ని ఇద్దరిని పట్టుకున్న పోలీసులు**

**హైదరాబాద్, జూలై 3 :** ఆలయాల్లో విగ్రహాలను, ఆభరణాలను చోరీ చేసే ముఠాను పట్టుకున్నారు. అక్కడ ఉన్న పంచలోహ విగ్రహాలు.. బంగారు ఆభరణాలువీరు చోరీ చేస్తారు. పోలీసులకు దొరక కుండా తప్పించుకుని వెళ్లిపోతారు. ఇలా చోరీ చేసిన విగ్రహాలను ముంబై, చెన్నై స్మగ్లర్లకు అమ్మేస్తున్నారు. వరుసగా చోరీలు జరుగుతుండడంతో సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేయడంతో నిందితులు పట్టుబడ్డారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో వరుసగా జరుగుతున్న చోరీల కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దాదాపు ఫిబ్రవరి నుంచి నిన్న మొన్నటి వరకు ఆలయాల్లో జరుగుతున్న చోరీలు పోలీసులను కలవరపాటుకు గురిచేశాయి. ఎంతగా దర్యాప్తు చేస్తున్నా.. దొంగలు పట్టుబడలేదు. కానీ సాంకేతిక ఆధారాలు, ఇతర అంశాలను ఆధారం చేసుకుని చివరకు కేసును ఛేదించారు.. ఈ కేసులో ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.5,36,300 విలువైన పంచలోహ విగ్రహాలు, ఇతర బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వరుసగా దేవాలయాల్లో చోరీలు పాల్పడుతున్న నిందితులను ఆంధ్రకు చెందిన పాత నేరస్తులని అధికారులు తేల్చారు. ఈ దొంగలు ఇద్దరిని కే. శివానంద, షేక్ హమ్ షరీఫ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితులు కర్నూల్, ప్రకాశం జిల్లాలకు చెందిన వలస కార్మికులని చెబుతున్నారు. ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలయాలపై చోరీలకు పాల్పడ్డట్లు తెలిపారు. శివానందపై గతంలో కాజీపేట్, మీర్‌పేట్, నాగోల్ పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు నమోదై ఉన్నాయి. ఫిబ్రవరి 27 నుండి జూన్ 30 మధ్య కాలంలో యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని ఆరు ఆలయాల్లో చోరీలు చేశారని విచారణలో తేలింది. దొంగతనం చేసిన తర్వాత విగ్రహాలను ఉప్పల్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి శివకుమార్‌కు అమ్మేశారు.. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఆలయాల నుంచి దొంగిలించిన పంచలోహ విగ్రహాలను చెన్నై, ముంబైలోని స్మగ్లర్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. అటు నుంచి విదేశాలకు కూడా ఈ పంచలోహ విగ్రహాలు వెళ్తున్నాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

## 5న రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,జులై 3 :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU

# మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

### ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్




**ముంబై :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ఊఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

### దుండగుల కాల్పుల్లో నలుగురు హతం

**న్యూయార్క్ :** అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం రేగింది. బుధవారం చికాగోలోని రివర్ నార్త్ ప్రాంతంలోగల ఆర్టిస్ లాంజ్ అనే నైట్ క్లబ్ వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా సుమారు 14 మంది గాయపడ్డారు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో వాహనంలో క్లబ్ ముందు నుంచి వెళ్లిన కొందరు అక్కడున్న జనాలపై కాల్పులు జరిపి పారిపోయారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్టు చికాగో పోలీసులు ధ్రువీకరించారు. సుమారు 25 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు, మరో ఇద్దరు యువతులు మృతిచెందినట్టు తెలిపారు. గాయపడ్డ వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అన్నారు. అనుమానితుల సమాచారం తెలిసిన వారు వెంటనే తమను సంప్రదించాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక కాల్పులకు కారణమేంటో కూడా ఇంకా తెలియరాలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు ఘటనాస్థలం సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనాల ఆధారంగా ఘటన మూలాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక నైట్‌లైఫ్‌కు ప్రసిద్ధి గాంచిన రివర్ నార్త్ ప్రాంతంలో తాజా కాల్పుల ఘటన కలకలానికి దారి తీసింది. నగరంలో పెరుగుతున్న గన్ కల్చర్‌పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వారసుడి ఎంపిక అంతా దలైలామా ఇష్టమే

### అందులో ఎవరి జోక్యం కూడా సహించం

### చైనా ప్రకటనకు కేంద్రమంత్రి జవాబు



**న్యూఢిల్లీ :** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టంచేసింది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఈమేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ మాత్రమే చేస్తుంది. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనది' అని రిజిజు పేర్కొన్నారు. దలైలామా 90వ పుట్టిన రోజు కార్యక్రమాలు బుధవారం హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల సుగ్లాగ్‌ఖాంగ్ ఆలయంలో ప్రారంభమయ్యాయి. దీనికి భారత్ తరఫున కిరణ్ రిజిజు, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు లల్లన్ సింగ్‌లు హాజరుకానున్నారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని బుధవారం దలైలామా సోషల్ మీడియాలో పోస్టు ద్వారా తెలిపారు. భవిష్యత్తు గురువును గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే చైనా దీనిపై స్పందించింది. తర్వాత దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర ఉండాల్సిందేనని డిమాండ్ చేసింది. వారసుడి గుర్తింపు కార్యక్రమాన్ని చైనా విధానాలను అనుసరించి నిర్వహించాలని పేర్కొంది. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి భారత్‌లోని ధర్మశాలలో దలైలామా ఆశ్రయం పొందుతున్నారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే దలైలామాను వారసుడిగా ఎంపిక చేయాలని బీజింగ్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తుంది. చైనా ఎత్తుగడలను గమనించిన దలైలామా వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ తమదేనని తేల్చిచెప్పారు.

**రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం**

**ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం**

**భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన**

**ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు**



**న్యూఢిల్లీ :** భారత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు. 'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును

స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదాయాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.



## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**శ్రీనగర్,జూలై 3 :** కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది. 3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు. అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండేర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరండ్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్టా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

## బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

### 43 మంది గల్లంతయినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, జూలై 3 :** ఇండోనేసియాలోని బాలి సమీపంలో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మతి చెందగా.. 43 మంది గల్లంతయ్యారు. 20 మందిని సహాయక సిబ్బంది రక్షించారు. ప్రమాద సమయంలో అందులో 65 మంది ఉన్నట్లు గుర్తించారు. 22 వాహనాలు, 14 ట్రక్కులను అది మోసుకెళ్తున్నట్లు తెలిసింది. తూర్పు జావాలోని కెటాపాంగ్ పోర్టు నుంచి బయలుదేరిన అరగంటకే ఈ ప్రమాదం జరిగింది. 50 కిలోమీటర్ల దూరంలోని గిలిమనుక్ పోర్టుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ,జులై 3 :** ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం సెంటర్ లోని ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఎనిమిది÷ర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసినట్లు ఢిల్లీ సర్వీసెస్ అధికారి తెలిపారు. 'మధ్యాహ్నం 3.34 గంటలకు ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో పేలుడు సంభవించి మంటలు చెలరేగినట్లు మాకు కాల్ వచ్చింది. మేము 8 అగ్నిమాపక యంత్రాలను సంఘటనా స్థలానికి తరలించి మంటలను అదుపులోకి తెచ్చారు' అని చీఫ్ అతుల్ గార్గ్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు గానీ, ప్రాణనష్టం గానీ జరగలేదని అధికారి తెలిపారు.

## బైకును ఢీకొన్న భారీ వాహనం

### ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి

**లక్నో,జులై 3 :** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హాఫీజ్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ ను భారీ వాహనం ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. మజీద్ పూర్ కు చెందిన దినేష్ తన ఇద్దరు కూతుళ్లు, కుమారుడు, స్నేహితుడు కుమారుడితో కలిసి బైక్ పై వెళ్తుండగా భారీ వాహనం ఢీకొట్టింది. ఐదుగురు ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఎఎస్ పి వినీత్ భటాగర్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్ నుంచి ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## గోవిందరాజస్వామి ఆలయ సమీపంలో అగ్నిప్రమాదం

**తిరుపతి,జులై 3 :** తిరుపతిలోని గోవిందరాజుస్వామి ఆలయం సమీపంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున గోవిందరాజు స్వామి ఆలయానికి సమీపంలో ఓ దుకాణంలో మంటలు చెలరేగడంతో భక్తులు పరుగులు తీశారు. దుకాణం నుంచి చలువ పందిళ్లకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. షాపుల్లో ఇత్తడి సామాన్లు, బొమ్మలు దగ్ధంకావడంతో ఆస్తినష్టం జరిగినట్టు సమాచారం.

# అమెరికా ఆంక్షలపై అధ్యయనం

## లింద్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం

## వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్



**వాషింగ్టన్ :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లింద్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లింద్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లింద్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లింద్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## వ్యాక్సిన్‌లపై సిద్దరామయ్య వ్యాఖ్యలు అసత్యం

### వ్యాక్సిన్లు లక్షలమంది ప్రాణాలను నిలబెట్టాయి

### బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా



**న్యూఢిల్లీ :** హసన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యక్తంచేసిన అనుమానాలను తాజాగా బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా తోసిపుచ్చారు. సిద్దరామయ్య వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె.. సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించడం జరిగింది. భద్రత, సమర్థత కోసం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే ఇది తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దని కూడా సూచించారు. ఇవి లక్షల మంది ప్రాణాలను కాపాడాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా చోటుచేసుకున్నాయి. ఈ వ్యాక్సిన్లపై నిందలు వేయడం మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు. ఇదిలాఉండగా.. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని పేర్కొంది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది. అయితే గత నెలలో హసన్ జిల్లాలో గుండెపోటుతో 20 మందికి పైగా మరణించడం పై సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణమవుతాయని వెల్లడించాయన్నారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు తెలిపారు.

## మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్

**న్యూఢిల్లీ :** మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ గురువారం ధ్రువీకరించింది. పశ్చిమ మాలిలోని కాయెస్ ప్రాంతంలోని డైమెండ్ సిమెంటు ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 1న ఈ ప్రాంతంలో సాయుధ దుండగులు దాడి చేసి.. అక్కడి కార్మికులను బందీలుగా తీసుకెళ్లారు. వారిలో భారత్‌కు చెందిన ముగ్గురు కార్మికులు ఉన్నారు. అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లాం వాల్ ముస్లిమిన్ ఈ దాడిని తామే చేశామని ప్రకటించింది. కిడ్నాప్‌కు గురయిన వారి వివరాలను విదేశాంగశాఖ వెల్లడించలేదు. మాలి రాజధాని బమాకోలోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులు, పరిశ్రమ యాజమాన్యంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని విదేశాంగశాఖ తెలిపింది. ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేయడానికి మాలీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈసందర్భంగా మాలిలోని భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. సాయం కోసం మన రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.




# నైరుతి ముఖం చాటేయడంతో ఆందోళన

## రాయలసీమలో వేరుశనగాకు కష్టకాలం



**విజయవాడ :** మరోమారు ఖరీఫ్‌పై నైరుతి తీవ్ర ప్రభావం చూపింది. పలు జిల్లాల్లో ఇప్పటికీ చినుకు జాడ లేదు. దీంతో పంటలు ఆలస్యం కవాడంతో పాటు, పలు జిల్లాల్లో వేసిన విత్తనాలు వట్టిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఎప్పటి కంటే కాస్తంత ముందుగా మే 26, 27 తేదీల్లో రాష్ట్రాన్ని పలకరించాయి. దీంతో వానలు పడతాయని, ఖరీఫ్ పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి. అంతలోనే రుతుపవనాలు సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తిరిగి వారం రోజులుగా రుతుపవనాల్లో కదలిక రావడంతోపాటు అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాల వలన కొద్దిపాటి వానలు కురుస్తున్నాయి. కాగా రుతుపవనాల ఆగమనంతో సీజన్ మొదటి నెల జూన్లో సాధారణ వర్షం పడటం మామూలే. కానీ వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలు వేసుకునే వారికి ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఎపిలో8 జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలంగాణలోనూ ఉత్తర, దక్షిణ జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. రాయలసీమలో వేరుశనగ రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా సబ్సిడీపై అందిస్తున్న విత్తనాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఇతర మెట్ట పంటల సేద్యం సైతం నెమ్మదిగానే కొనసాగుతోంది.ఈ మారు ఖరీఫ్ ప్రారంభంలోనే రాష్ట్రాన్ని వర్షాభావం వెంటాడుతోంది. జూన్ మాసంలో ఎనిమిది జిల్లాల్లో సాధారణస్థాయి కంటే తక్కువ వర్షం నమోదైంది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, దక్షిణాంధ్రలో పల్నాడు, నెల్లూరు, రాయలసీమలో అనంతపురం, కర్నూలు, నంద్యాల మినహా తతిమ్మా జిల్లాల్లో వర్షాభావం నెలకొంది. ఆదిలోనే వర్షాభావం ఎదురుకావడంతో ఆయా ప్రాంతాల్లో పంటల సేద్యం దాదాపుగానిలిచిపోయింది. అల్లూరి, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల సగటు లెక్కల ప్రకారం వర్షాభావానికి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో సగటున సాధారణ వర్షం కురిసినట్లు కనిపిస్తోంది. మొత్తం 26 జిల్లాలుండగా ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా అన్నమయ్య జిల్లాలో 54.69 శాతం తక్కువ వర్షం పడింది. సాధారణం కంటే ఎక్కువ వర్షం తొమ్మిది జిల్లాల్లో కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో 70.72 శాతం ఎక్కువ వర్షం నమోదైంది. మిగతా తొమ్మిది జిల్లాల్లో సాధారణ స్థాయిలో వానలు పడ్డాయి. ఈ ఏడాది అనంతపురంలో సాధారణం కంటే ఎక్కువ వర్షం పడింది. జూన్‌లో లో ఆ జిల్లాలో మామూలుగా 41.85 మిమీ వర్షం పడాల్సి ఉండగా 54.73 మిమీ పడింది.






# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపాన పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యాల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన

01-07-2025

'పాకిస్తాన్ తో నైనా శాంతి చర్చలు జరుపుతాము కానీ ఆదివాసీలతో, వారి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపము' అనే మోదీ-షా ప్రభుత్వ వైఖరిని ఖండించండి

తెలంగాణ లో కాల్పుల విరమణను ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయండి.

గత నెల ఇరవై తొమ్మిదవ తేదీనాడు నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చిన అమిత్ షా కిసాన్ సమ్మేళన్ లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆయుధాలు చేపట్టిన వారితో చర్చలు జరపదనీ, కాబట్టి మావోయిస్టులు లొంగిపోవడం తప్ప మరో

# పాకిస్తాన్‌తో చర్చలు.! ఆదివాసీలకు మద్దతిచ్చే వారికి చావులా.?

## మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ

(రాధారపు నర్సయ్య- నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో)

'పాకిస్తాన్ తో నైనా శాంతి చర్చలు జరుపుతాం.. కానీ ఆదివాసీలతో, వారి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపము' అనే మోదీ-షా ప్రభుత్వ వైఖరిని ఖండించండంటూ మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు.

### కాల్పుల విరమణ ప్రకటించాలి

తెలంగాణలో కాల్పుల విరమణను ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయండంటూ కోరారు. గత నెల ఇరవై తొమ్మిదవ తేదీనాడు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చిన అమిత్ షా కిసాన్ సమ్మేళన్‌లో మాట్లాడుతూ..తమ ప్రభుత్వం ఆయుధాలు చేపట్టిన వారితో చర్చలు జరపదనీ, కాబట్టి మావోయిస్టులు లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదనీ, 2026 మార్చ్ 31 కల్లా దేశం నుండి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని మళ్ళీ ఒకసారి ప్రకటించాడు. మావోయిస్టులు ఇప్పటిదాకా 40 వేల మంది ఆదివాసీలను హతమార్చారని అబద్ధపు ప్రకటన కూడా చేశాడు. దానితో పాటు శాంతి చర్చలు జరపాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారని వారిని నిందించాడు కూడా.

### ఛత్తీస్‌గఢ్ సీఎం ప్రకటన హామీ ఏదీ.?

బిజెపి ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడి ముఖ్యమంత్రి మావోయిస్టులతో చర్చలు జరుపుతామని ప్రకటించాడు. అంతే కాక అసలు ఛత్తీస్ గఢ్ ఎన్నికలకు ముందు బిజెపి తమ మానిఫెస్టోలోనే మావోయిస్టులతో చర్చలు జరుపుతామని ప్రకటించి ఉన్నది. దాన్ని కూడా ఎన్నికలలో గెలవడం కోసం తాము చేసిన 'జుమ్లా' అని ఇప్పుడు అమిత్ షా కొట్టి పారేయవచ్చు. అది ఆయనకు అలవాటే. ఏదేమైనా ఆనాటి నుండి అంతకు ముందు కూడా మా పార్టీ, మా పార్టీ నాయకత్వంలోని ఉద్యమ బలాబలాలతో నిమిత్తం లేకుండా ప్రజల ప్రయోజనం కోసం మేము ఎప్పుడూ చర్చలకు సిద్ధమే అని ప్రకటిస్తూ వస్తున్నాం. అధికార పార్టీలే అందుకు సిద్ధంగా లేవు. మరింత నిర్దిష్టంగా తెలంగాణలో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ మార్చ్ నెలలో చర్చల కోసం పిలుపిచ్చిన తరువాత అందుకు స్పందనగా మార్చ్ 28 న మేము అందుకు సిద్ధమంటూ అందుకోసం భద్రతా బలగాలను క్యాంపులకు పరిమితం చేసి, కొత్త క్యాంపుల నిర్మాణం ఆపి చర్చల కోసం తగిన వాతావరణాన్ని ఏర్పరచాలని మేము ప్రకటించాం. ఆ తరువాత మేము ఏక పక్షంగా నెలరోజుల పాటు కాల్పుల విరమణను పాటిస్తామని కూడా మా తరపున ప్రకటించాం. దానికి మేము నిజాయితీగా కట్టుబడి ఉన్నాం. అయినా మోదీ-షా ల భద్రతా బలగాలు మా పార్టీని, తమ జల్-జంగల్-జమీన్- ఇజ్జత్ ల కోసం ఆదివాసులు కొనసాగిస్తున్న ప్రతిఘటనా ఉద్యమాలను తుదముట్టించే ఉద్దేశ్యంతో చుట్టివేసి తుదముట్టించే దాడులను కొనసాగిస్తూనే ఉందన్నారు.

### కాల్పుల విరమణ పక్కనబెట్టి కర్రెగుట్టలే టార్గెట్

ఆపరేషన్ కర్రెగుట్టలతో సహా ఎన్నో దాడులు జరిపి మేము కాల్పుల విరమణను ప్రకటించిన తరువాత కూడా ఎనభై ఐదుగురికి పైగా మా పార్టీ. పిఎల్‌ఏ కార్యకర్తలను, సైనికులను, నాయకులను ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం మట్టుపెట్టింది. మా పార్టీ ప్రధాన కార్యదర్శి కా. నంబాళ్ళ కేశవరావు (బసవరాజు) తో సహా ఎంతో మంది నాయకులను చుట్టుముట్టి చంపి వేసింది. మరి కొందరిని అనారోగ్యంతో చికిత్స పొందుతున్నప్పుడు, ఒంటరిగా ఉన్నప్పుడు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపింది. ఎంతో మంది సాధారణ ఆదివాసీ గ్రామస్తులను సైతం పట్టుకొని కాల్చి చంపి మావోయిస్టులని ప్రకటించింది. ఈ మధ్యనే బడి పిల్లల హాస్టల్ లో వంట వండి వడ్డించే ఒక సాధారణ ఆదివాసీని కూడా హతమార్చిన ఉదంతం బయటపడింది.

### అమిత్ షా ప్రకటన సరికాదు

ఆయుధాలు ధరించిన వారితో మా ప్రభుత్వం చర్చలు జరపదు అని అమిత్ షా ప్రభుత్వం చేసిన ప్రకటన కూడా సత్యం కాదు. వాజ్ పేయి ప్రభుత్వ కాలం నుండి, ఇంకా అంతకు ముందు నుండి కూడా ఈశాన్య రాష్ట్రాలలో ఆయుధాలు ధరించిన మిలిటెంట్ పార్టీలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగించింది. ఇప్పటికీ నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నది. వారితో చర్చలు జరపడానికి లేని ఇబ్బంది మావోయిస్టుల వద్ద ఎందుకు? అంతే కాదు, పహల్ గాం లో 'టెర్రరిస్టులు' జరిపిన దాడి వెనుక పాకిస్తాన్ ప్రభుత్వం ఉందంటూ అక్కడ దాడులు జరిపిన ప్రభుత్వం పాకిస్తాన్ సైన్యంతో కూడా శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ పాటించినప్పుడు మా పార్టీ తో చర్చలు జరపడానికి మాత్రం సిద్ధం కావడం లేదు. అంతేకాదు. మోదీ చాలా తరచుగా ఇజ్రాయిల్, పాలస్తీనా ప్రజలు, ఇరాన్ ప్రభుత్వంబీ రష్యా- ఉక్రెయిన్ ప్రభుత్వాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రకటనలు ఇవ్వడం చూస్తుంటాము. కానీ బహుశా తన ప్రకటనలు తనకు, తన ప్రభుత్వానికి మాత్రం వర్తించవని అనుకుంటాడు.


### చెట్ల నరికివేతతో నిజస్వరూపం బట్టబయలు

కా. బసవరాజును హతమార్చిన రోజే గడ్చిరోలీ లో లక్ష ఇరవై వేల చెట్లను నరకడానికి అనుమతినివ్వడం ఈ 'తుదముట్టించే' ఎజెండా వెనుక ఉన్న నిజమైన ఎజెండాను బయటపెడుతున్నది. ఇది మా పార్టీని అంతమొందించే ఎజెండా మాత్రమే కాదు. ఆదివాసీల భూములను కాజేసే ఎజెండా. వేల సంవత్సరాలుగా వారి ఆవాసమైన అడవుల నుండి వారిని బేదఖలు చేసే ఎజెండా. అందుకే ఆదివాసీల ఈ ప్రయోజనాలను కాపాడటానికే మేము ఇప్పటికీ చర్చలకు సిద్ధం.

# పెద్దాపూర్ గురుకులంలో మళ్లీ కలకలం



- 8వ తరగతి విద్యార్థి కాలుకు రెండు కాట్లు
- కోరుట్ల ఆసుపత్రికి తరలింపు
- కాటేసింది పామా.? విషపురుగా?
- అయోమయంలో విద్యార్థులు, పేరెంట్స్
- విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేదన్న డాక్టర్స్
- ఇదే గురుకులంలో గతేడాది పాము కాటుతో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం
- మరో ముగ్గురు విద్యార్థులకు తప్పిన ప్రమాదం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మళ్లీ కలకలం రేగింది. తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తున్నది. రాత్రి డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లిన 8వ తరగతి విద్యార్థి నవనీత్‌ను విష పురుగు కాటు వేసింది. కాలుకు నుంచి రక్తం కారడంతో వెంటనే టీచర్స్ కు సమాచారం ఇవ్వగా, హుటాహుటిన కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలుకు రెండు కాట్లు ఉండడంతో పాము కాటు వేసిందా? లేక ఏదైనా విషపురుగు కుట్టిందా? అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లినప్పుడు ఏదో కుట్టినట్లు అనిపించిందని, వెంటనే టీచర్స్ కు సమాచారం ఇచ్చానని విద్యార్థి చెబుతున్నాడు. డాక్టర్ మాత్రం ఏమి కాటు వేసిందో స్పష్టత లేదని, గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని స్నేక్ బైట్ గా అనుమానిస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకున్నారు. తాజా ఘటనతో విద్యార్థులు పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు.



# అడ్డణం.. అడ్డణం..

## మొహర్రం పండుగకు 'పెద్ద పులులే' ప్రధానాకర్షణ


## పిల్లలను..పెద్దలను సంబరపెడుతున్న 'పులి నృత్యాలు'

## మొక్కులు చెల్లించుకునేందుకే 'పులివేషాలు'



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** "ఊరూ..వాడా..పల్లె.. పట్టణం..అన్న తేడా లేకుండా..'పులి' వేషగాళ్ల నృత్యాలు..'అడ్డణం-అడ్డణం'..అంటూ డప్పుల చప్పులు.. గజ్జెల మోతలతో ఉర్రూతలూగిపోయాయి.! మొహర్రం (పీరీల పండుగ) సందర్భాన్ని పురస్కరించుకుని మొక్కుకున్న భక్తులు 'నకాశీ' కళాకారులు రూపొందించిన 'పులి తలల'తో ఒళ్లంతా పచ్చని 'చారల'పేయింటేసుకుని.. వీరికే సాధ్యమైన ఆటలు ఆడి అందరినీ అలరించి మొక్కులు తీర్చుకున్నారు. చంటిపిల్లల్లో భయం పోగొట్టి.. ఇంకాస్త పెద్ద పిల్లలను 'మేకలు'గా చేసి రోడ్డంతా పొర్లించి.. దొర్లించి 'ఆటాడుకున్నారు'.! మధ్యలో అడ్డొచ్చిన 'గొర్లకాపరినీ' చెడుగుడాడిన వైనం నవ్వులు పూయించింది.! 'పులి వేషగాళ్లు' పనిలో పనిగా.. చూపరుల నుంచి 'కట్నకానుక'ల కోసం 'పడరానిపాట్లే' పడ్డారు. బీడీలు చేశారు.. వైద్యపరీక్షలు చేయించుకున్నారు.. ఫోన్లు మాట్లాడారు.. ఇలా ఎన్నో ఫీట్లు చేసి 'జనాల'ను ఆనందపరిచారు. అనాదిగా వస్తున్న ఆచారాలను 'పులివేషగాళ్లు' పాటించడమే గాక 'మొహర్రం' పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చెప్పక తప్పదు.!!





ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 4 జూలై 2025 హైదరాబాద్


# శుభమన్ గిల్ డబుల్ సెంచరీ



## బద్దలైన అనేక రికార్డులు

## 311 బంతుల్లో ద్విశతకం పూర్తి

## భారీ స్కోర్ దిశగా భారత్..

## 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు

ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో శుభమన్ గిల్ డబుల్ సెంచరీ చేశారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తన మొదటి టెస్ట్ డబుల్ సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను అనేక రికార్డులను నెలకొల్పాడు. శుభమన్ గిల్ 311 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేశారు. 21 ఫోర్లు మరియు 2 సిక్సర్లతో ఈ స్కోరును సాధించాడు. సంయమనంతో కూడిన ఇన్నింగ్స్‌తో భారత స్కోరు పెంచుకుంటూ వెళ్లారు. గిల్ ఇంగ్లాండ్‌లో టెస్ట్ డబుల్ సెంచరీ సాధించిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు, ఇది ఒక అరుదైన రికార్డు. వరుసగా ఇంగ్లాండ్‌పై ధర్మశాల (2024), హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్ (2025)లో సెంచరీలు సాధించాడు. ఇది ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్ట్‌లలో సెంచరీలు సాధించిన ఐదవ సందర్భంగా నమోదైంది. ఇంతకు ముందు మొహమ్మద్ అజహరుద్దీన్, దిలీప్ వెంగ్సర్కర్, రాహుల్ ద్రవిడ్ ఈ ఫీట్ సాధించారు. ఈ డబుల్ సెంచరీతో, గిల్ 25 ఏళ్లలోపు ఏడు టెస్ట్ సెంచరీలతో వీరేంద్ర సెహ్వాగ్ , రవి శాస్త్రీలతో పాటు రెండో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (19 సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నారు. గిల్ తన కెప్టెన్సీలో మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో (హెడింగ్లీ ,ఎడ్జ్‌బాస్టన్) సెంచరీలు సాధించాడు, విజయ్ హజారే (1951-52) , మొహమ్మద్ అజహరుద్దీన్ (1990) తర్వాత ఇంగ్లాండ్‌పై వరుస టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా నిలిచారు. గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ సెంచరీ (డబుల్ సెంచరీ) సాధించిన రెండవ భారత కెప్టెన్‌గా నమోదయ్యాడు, ఇంతకు ముందు విరాట్ కోహ్లీ 2018లో ఈ ఫీట్ సాధించాడు. శుభమన్ గిల్ ఇప్పటికే వన్డేల్లో డబుల్ సెంచరీ చేశారు. 2023లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజీలాండ్‌పై జరిగిన మొదటి ODI మ్యాచ్‌లో 208 పరుగులు (149 బంతులు, 19 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశారు. పురుషుల ODI క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా నిలిపింది. ఈ రికార్డు గతంలో ఇషాన్ కిషన్ (24 సంవత్సరాల 145 రోజులు, 2022లో బంగ్లాదేశ్‌పై 210) పేరిట ఉంది. పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. సెనా దేశాల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా శ్రీలంక కెప్టెన్‌గా తిలకరత్న దిల్షాన్ 193 పరుగులు చేశాడు. ఇదే ఇప్పటి వరకు ఆసియా కెప్టెన్ అత్యధిక స్కోర్. ఇంగ్లండ్‌పై డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గానూ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ బాదిన తొలి పర్యాటక జట్టు కెప్టెన్‌గా కూడా నిలిచాడు. భారత కెప్టెన్‌గా డబుల్ సెంచరీ బాదిన రెండో పిన్నవయస్కుడిగా కూడా గిల్ నిలిచాడు. గిల్ కన్నా ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ(23 ఏళ్ల 39 రోజుల వయసులో) ఈ ఫీట్ సాధించాడు. పటౌడీ ఇంగ్లండ్‌తో ఢిల్లీ వేదికగా 1964లో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. సచిన్ టెండూల్కర్(26 ఏళ్ల 189 రోజుల), విరాట్ కోహ్లీ(27 ఏళ్ల 260 రోజులు) గిల్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. మరివైపు 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. టీమిండియా పటిష్ఠ స్థితిలో నిలిచింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట లంచ్ అనంతర సెషన్ లో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు చేసింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి జట్టును నడిపించాడు. ఓపికగా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్, 340 బంతుల్లో 27 ఫోర్లు, 2 సిక్సర్లతో 234 పరుగులు చేసి అజేయంగా క్రీజులో ఉన్నాడు. అతనికి రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) చక్కటి సహకారం అందించారు. వీరిద్దరూ కీలక అర్ధశతకాలతో జట్టు స్కోరును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఆరంభంలో కేఎల్ రాహుల్ (2) వికెట్‌ను త్వరగానే కోల్పోయినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడారు. జైస్వాల్, జడేజా ఔటైన తర్వాత, గిల్.. వాషింగ్టన్ సుందర్ (26లి)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ రెండు వికెట్లు పడగొట్టగా, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ తలో వికెట్ తీశారు. భారీ స్కోరు సాధించిన టీమిండియా ఈ మ్యాచ్‌పై పట్టు బిగించింది.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా



రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా జడేజా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జడేజా తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. 137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీలో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 2021లో డబ్ల్యూటీసీ ప్రారంభమవ్వగా..ఇప్పటి వరకు 41 మ్యాచ్‌లు ఆడిన జడేజా 25.92 సగటుతో 132 వికెట్లు తీయడంతో పాటు 2000 ప్లస్ రన్స్ చేశాడు. మరే ఆటగాడు కూడా ఈ ఫీట్ సాధించలేదు. డబ్ల్యూటీసీలో జడేజా ఇప్పటి వరకు మూడు సెంచరీలు చేశాడు. బౌలింగ్‌లో ఆరు సార్లు 5-వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో సెంచరీ దిశగా సాగిన జడేజాను జోష్ టంగ్ షార్ట్ పిచ్ డెలివరీతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ బ్రేక్ సమయానికి 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్(168 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(1 బ్యాటింగ్) ఉన్నారు. తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లు ఆడి ఒకే ఒక్క వికెట్ కోల్పోయి 109 పరుగులు చేసింది.

## భారీ సిక్సలతో రెచ్చిపోతున్న వైభవ్ సూర్యవంశీ



వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. భారత్ యు19 వర్సెస్ ఇంగ్లాండ్ యు19 మధ్య జరుగుతున్న యూత్ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ దూసుకెళ్తున్నాడు. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన, గత రికార్డులను పరిశీలిస్తే ఎంత అద్భుతంగా రాణించాడో స్పష్టమవుతుంది. రెండు జట్ల మధ్య 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. కాగా, ఇప్పటికే 3 మ్యాచ్‌లు ముగిశాయి. ఆ 3 మ్యాచ్‌లలో మొత్తం 25 మంది బ్యాటర్లు క్రీజులో తమ బలాన్ని చూపించారు. వారిలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. కానీ వైభవ్ సూర్యవంశీ దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం గమనార్హం. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో యూత్ వన్డేలో వైభవ్ సూర్యవంశీ కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత U19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్ధశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం. ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ U19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది. 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించి, భారత U19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్ధశతకకారిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 179 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ప్రస్తుత సిరీస్ స్ట్రైక్ రేట్ 213.09. మిగిలిన ఏ భారత %ఖ%19 బ్యాట్స్‌మెన్ కూడా సిక్సర్ల సంఖ్యలో లేదా స్ట్రైక్ రేట్‌లో వైభవ్ సూర్యవంశీకి దరిదాపుల్లో కూడా లేరు. అతని దూకుడైన ఆటతీరు, బౌండరీలు కొట్టే సామర్థ్యం, ముఖ్యంగా సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచడం అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. అతని అసాధారణ బ్యాటింగ్ సామర్థ్యం, సిక్సర్లు కొట్టే నైపుణ్యం చూస్తుంటే, అతను త్వరలోనే సీనియర్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## లైవ్ మ్యాచ్‌లో పాము ప్రవేశం

శ్రీలంక క్రికెట్ జట్టు బుధవారం జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టును 77 పరుగుల తేడాతో ఓడించింది. ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మైదానంలోకి సుమారు 6 అడుగుల పొడవున్న పాము దూసుకురావడంతో కలకలం రేగింది. ఈ సమయంలో ఆటగాళ్లు మైదానంలో ఆడుతున్నారు. ఈ క్రమంలో పామును చూసి అందరూ ఆగిపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రీలంక జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. పేలవమైన ఆరంభం తర్వాత కుశాల్ మెండిస్ (45) మంచి ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ చరిత్ అసలంక అద్భుతమైన సెంచరీ సాధించాడు. అసలంక 106 పరుగుల ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, 6 ఫోర్లు కొట్టాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 244 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్ సందర్భంగా ఈ పాము మైదానంలోకి ప్రవేశించింది. దీనిని కెమెరాలో బంధించారు. మైదానంలో పాకుతూ వస్తున్న ఈ పాము పిచ్ వైపు వేగంగా కదిలింది. దీంతో మ్యాచ్‌ను కొంతసేపు నిలిపివేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు కూడా శ్రీలంకలో ఈ తరహా పాము మైదానంలోకి ప్రవేశించింది. కొన్ని రోజుల క్రితం ఒక మ్యాచ్ సందర్భంగా పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ కూడా కెమెరాకు చిక్కాడు. 245 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు మంచి ఆరంభం లభించింది. తంజీద్ హసన్(62), నజ్ముల్ హుస్సేన్ శాంటో(23) నిలకడైన ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ ఒక వికెట్ నష్టానికి 100 పరుగులు చేసింది. కానీ నజ్ముల్ రనౌట్ అయిన తర్వాత మొత్తం జట్టు కుప్పకూలింది. 100 పరుగులకు కేవలం ఒక వికెట్ కోల్పోగా.. అది 125/9గా మారింది. చివరికి అలీ కొంతసేపు పోరాడి అర్ధ సెంచరీ(51) సాధించినా అది సరిపోలేదు. శ్రీలంక క్రికెట్ జట్టు మొదటి వన్డేను 77 పరుగుల తేడాతో గెలుచుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో వన్డే శనివారం, జూలై 5న జరగనుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ జూలై 8న ఉంటుంది.

## ఫుట్‌బాల్ ప్లేయర్ డియోగో జోటా మృతి



స్పెయిన్‌లోని జమోరా ప్రావిన్స్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు డియోగో జోటా గురువారం మృతి చెందాడు. మార్కా నివేదిక ప్రకారం సనాబ్రియాలోని జమోరా ప్రాంతానికి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. పోర్చుగల్‌లోని పెనాఫీల్‌కు చెందిన డియోగో జోటా తన సోదరుడు ఆండ్రీతో కలిసి ట్రావెల్ చేస్తున్న టైంలో ప్రమాదం జరిగింది. వారు వెళ్తున్న క్రమంలోనే కారు ప్రమాదానికి గురైంది. కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ మంటల ధాటికి చుట్టుపక్కల ప్రదేశం కూడా ఎఫెక్ట్ అయినట్టు స్థానికులు చెబుతున్నారు. డియోగో జోటాకు పది రోజుల క్రితమే రూట్ కార్డోసోతో వివాహమైంది. డైలీ మెయిల్ ప్రకారం, కాస్టిల్లా, లియోన్ ప్రాంతంలోని పోలీసు వర్గాలు కూడా ఈ ప్రమాదాన్ని నిర్ధారించాయి. "జమోరాలోని సెర్నాడిల్లా మునిసిపాలిటీలోని %ూ%-52 65 కి.మీ. వద్ద వాహనం ప్రమాదానికి గురైనట్టు 1-1-2 కాస్టిల్లా వై లియోన్ ఆపరేషన్స్ రూమ్‌కు చాలా కాల్స్ వచ్చాయి. కారు ప్రమాదంలో చిక్కుకొని కాలిపోయినట్లు చెప్పారు" అని ఒక ప్రకటనలో అధికారులు తెలిపారు. "అక్కడి నుంచి, మోంబుయ్ హెల్త్ సెంటర్ నుంచి మెడికల్ ఎమర్జెన్సీ యూనిట్, ప్రైమరీ కేర్ మెడికల్ స్టాఫ్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్పాట్‌లోనే ఇద్దరు వ్యక్తుల మరణించినట్టు నిర్ధారించారు." పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ పెడ్రో ప్రోయెంకా ఈ ఘటనపై స్పందించారు. "ఈ ఉదయం స్పెయిన్‌లో డియోగో జోటా, ఆండ్రీ సిల్వా మరణించారని తెలిసింది. ఇది పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య, మొత్తం పోర్చుగీస్ ఫుట్‌బాల్‌కు తీరని నష్టం." అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. "చాలా కాలంగా డియోగో జోటా అద్భుతమైన ఆడగాడు. జాతీయ %ూ% జట్టుకు దాదాపు 50కుపైగా ట్రోఫీలు అందించాడు. డియోగో జోటా ఒక అసాధారణ వ్యక్తి, అన్ని సహచరులు, ప్రత్యర్థులను గౌరవించేవాడు. నా తరపున, పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య తరపున, డియోగో, ఆండ్రే సిల్వా కుటుంబ సభ్యులు, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను."అని అన్నారు. జూన్ 28న రూట్ కార్డోసోను జోటా వివాహం చేసుకున్నారు. ఇంతలోనే ఈ ప్రమాదం జరగడం అతను ప్రాణాలు కోల్పోవడం ఆయన కుటుంబ సభ్యులను, అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..









# పులిని వేటాడే బెబ్బులి

## అదిరిపోయేలా హరిహరవీరమల్లు ట్రైలర్

పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే




# రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం

## బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల

యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణాసురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రేమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న ' రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.

# మాళవిక ఇలా కూడా భలే ఉందే

టాలీవుడ్‌లో రాజాసాబ్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్న ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం అవుతుంది. పలు సార్లు తెలుగు సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయట. కానీ పెద్ద సినిమాతో ఎంట్రీ ఇవ్వాలనే ఉద్దేశంతో ఇన్నాళ్లు వెయిట్ చేసింది. ఇన్నాళ్ల ఎదురు చూపులకు ఫలితం దక్కింది. బాలీవుడ్‌లోనూ పాపులారిటీ సొంతం చేసుకునే విధంగా రాజాసాబ్ సినిమాలో కనిపించబోతుంది. ఇటీవల విడుదలైన రాజాసాబ్ టీజర్‌లో మాళవిక మోహన్ పాత్ర అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాస్త హ్యూమర్ ఉన్న పాత్రగా తెలుస్తోంది. తప్పకుండా మాళవిక టాలీవుడ్‌లో సాలిడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. సినిమాలతో పాటు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. సోషల్ మీడియాలో 43 లక్షల మంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మాళవిక మోహన్ రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలు షేర్ చేయడంతో చాలా మంది ఈమెను అలాగే ఇష్టపడుతూ ఉంటారు. మాళవిక స్కిన్ షో చేస్తేనే బాగుంటుంది అంటూ చాలా మంది కామెంట్ చేస్తూ ఉంటారు. కానీ తాజాగా ఈమె లిఫ్ట్‌లో దిగిన సెల్ఫీని షేర్ చేసింది. స్కిన్ షో చేస్తేనే కాకుండా ఇలా సింప్లీ సూపర్ లుక్‌తోనూ మాళవిక మోహనన్ ఆకట్టుకుంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటో వైరల్ అవుతోంది.







# శ్రీలీల మరోసారి సై అంటుందా?

కన్నడ ఇండస్ట్రీలో కెరీర్ ను స్టార్ట్ చేసిన శ్రీలీల, దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సందడి సినిమాతో టాలీవుడ్ కు పరిచయమయ్యారు. మొదటి సినిమాతోనే యాక్టింగ్, తన డ్యాన్సులతో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేసిన శ్రీలీల ఆ తర్వాత రవితేజకు జోడీగా ధమాకా సినిమాలో నటించి బ్లాక్ బస్టర్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ధమాకా తర్వాత శ్రీలీల వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎన్నో సినిమాల్లో నటించి తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం శ్రీలీల కేవలం టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన శ్రీలీల క్రేజ్ ఇప్పుడు ఓ రేంజ్ లో ఉంది. ఇవన్నీ ఒకెత్తయితే ఓ వైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే పుష్ప2 సినిమాలో అల్లు అర్జున్ సరసన కిస్సిక్ సాంగ్ చేసి నేషనల్ వైడ్ పాపులైరయ్యారు శ్రీలీల. ఇంకా చెప్పాలంటే కిస్సిక్ సాంగ్ చేశాక శ్రీలీల క్రేజ్, మార్కెట్ మరింత పెరిగాయని చెప్పొచ్చు. ఆల్రెడీ పుష్ప2 లో చేసిన స్పెషల్ సాంగ్ తనకు మంచి గుర్తింపును ఇవ్వడంతో ఇప్పుడు శ్రీలీల మరో స్పెషల్ సాంగ్ చేయడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు కలయికలో ఓ మిస్టిక్ థ్రిల్లర్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని, ఆ సాంగ్ ను టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీలతో చేయించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ నిజంగా శ్రీలీల ఈ సాంగ్ చేస్తే సినిమాకు ఈ సాంగ్ చాలా ప్లస్సయ్యే ఛాన్సుంది. మరి ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది.

# SSMB29 గురించి చోప్రా ఉత్సాహం

అమెరికా కోడలు ప్రియాంక చోప్రా ఓ వైపు హాలీవుడ్ లో నటిస్తూనే, మరోవైపు భారతీయ సినిమాల్లో నటించేందుకు ప్లాన్ ని సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. హిందీ చిత్రసీమలో తనకు అవకాశాలు రానివ్వకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని బహిరంగంగా వెల్లడించిన పీసీ ఆ తర్వాత దక్షిణాదిన అతిపెద్ద పరిశ్రమ టాలీవుడ్ లో పెద్ద అవకాశం దక్కించుకుంది. సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్ లో ఎస్.ఎస్.ఎం.బి 29లో నటిస్తోంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా నటిస్తున్నట్టు ఇప్పటివరకూ రాజమౌళి బృందం అధికారికంగా ధృవీకరించలేదు. కానీ తాజాగా ఇండియా టుడేతో ఇంటర్వ్యూలో.. తాను ఎస్.ఎస్.రాజమౌళి సినిమాలో నటిస్తున్నానని పీసీ అధికారికంగా ధృవీకరించింది. ఇటీవల విడుదలైన 'హెడ్స్ ఆఫ్ స్టేట్' సినిమాను ప్రమోట్ చేస్తున్నప్పుడు చాలా కాలంగా హిందీ చిత్రసీమకు దూరంగా ఉండటం గురించి మాట్లాడింది. ''నేను హిందీ సినిమాలు మిస్ అవుతున్నాను.. ఇండియాను చాలా మిస్ అవుతున్నాను" అని పీసీ వ్యాఖ్యానించింది. ప్రస్తుతానికి భారతదేశంలో ఓ సినిమాలో నటిస్తున్నాని ప్రియాంక చోప్రా వెల్లడించింది. రాజమౌళి - మహేష్ లతో ఎస్.ఎస్.ఎం.బి 29లో నటిస్తున్నాను.. ఈ సినిమా విడుదల కోసం నిజంగా చాలా ఉత్సాహంగా ఉన్నానని ప్రియాంక చోప్రా వెల్లడించింది. ఇక ఈ సినిమా కథాంశం ప్రకారం.. మెజారిటీ భాగం దట్టమైన అడవుల్లో తెరకెక్కిస్తున్నారు. కెన్యాలోని డీప్ ఫారెస్ట్ లోను ఈ సినిమాని చిత్రీకరించాల్సి ఉందని కూడా తెలుస్తోంది. ఇది యాక్షన్ అడ్వెంచర్ డ్రామా కేటగిరీలో అద్భుతాలు చేస్తుందని నమ్ముతున్నారు. ఈ చిత్రాన్ని అన్ని భారతీయ భాషలు సహా ఆంగ్లంలోను విడుదల చేస్తారని కథనాలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# సేవా గుణంలో భర్త అడుగుజాడల్లో భార్య

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన మంత్రిగారి సతీమణి వాకిటి లలిత



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 3 :** రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని పరామర్శించి,వారిని స్వయంగా ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించేటటువంటి మంచి మనసు కలిగిన వ్యక్తిగా మన మక్తల్ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌ" శ్రీ డా" వాకిటి శ్రీహరి గారీ సేవా గుణం మనందరికీ తెలిసినదే. అందులో భాగంగానే నేడు మాగనూరు మండల కేంద్రంలో ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి మక్తల్ కు వస్తుండగా చందాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి గాయపడిన వారిని స్వయంగా ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి చికిత్స చేయించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సతీమణి శ్రీమతి లలితమ్మ, అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స వైద్యం అందించాలని దగ్గరుండి వారిని చూసుకోవాలని డాక్టర్లను కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మంత్రి గారి సతీమణి శ్రీమతి వాకిటి లలిత గారి విందులు మక్తల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజా శివ హేమ సుందర్ నాగరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులుకఠిన చర్యలు

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 3 :** నారాయణపేట జిల్లా పరిధిలో ఒక మతాన్ని ఇంకో మతం వారు కించపరుస్తూ సోషల్ మీడియాలో (సామాజిక మాధ్యమాల్లో) పోస్టులు చేస్తే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.గురువారం ఉదయం నారాయణపేట జిల్లా పరిధిలో 2023 సంవత్సరం నుండి 2025 వరకు పలు సామాజిక మధ్యమాల్లో (ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్) లలో ఇతర మతాలను కించపరుస్తూ సుమారు 20 పైగా పోస్టులు చేసిన యువకులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిధిలో సోషల్ మీడియాలో ఒకరి మతాన్ని ఇంకొకరు ద్వేషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం వల్ల మత ఘర్షణలకు దారితీస్తుందని అలాంటి సెన్సిటివ్ విషయాలను సహించేది లేదని అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపించడం జరుగుతదని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదని యువకులకు సూచించారు. కొంతమంది అనుకోకుండా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను గమనించకుండా వెంటనే ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని అనుకోకుండా వారి సోషల్ మీడియా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇక పై సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఇతరులకు షేర్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియాని పోలీసులు నిరంతరం 24లి7 పరిశీలిస్తుంటారని, సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య, నరేష్, రాముడు, భాగ్యలక్ష్మి రెడ్డి, రాము, బాలరాజు, విజయ్ కుమార్, కేసులు నమోదైన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై స్పందించని ఎంఈఓ

- **ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు**



**నేటి సాక్షి, నర్సంపేట, జూలై0 3:** నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి , ఫీజుల దోపిడీ కొనసాగిస్తున్నా , అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ము తున్న స్థానిక ఎంఈఓ ఏమాత్రం పట్టించు కోవడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ( ఏ ఐ ఎఫ్ డి ఎస్ ) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . 3 -7-2025 రోజున ప్రైవేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూనర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా ఇక్కడ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంఈఓ కు అనేక మార్లు ఈ దోపిడి పై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు .తక్షణమే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ,ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల తో కుమ్మక్కైన నర్సంపేట ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు . లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లపల్లి రాకేష్ పాల్గొన్నారు .

# లేబర్ కోడ్స్ రద్దు కొరకు దేశవ్యాప్తంగా జులై 9న సమ్మె

## శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ యూనివర్సిటీలో కరపత్రాల ఆవిష్కరణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మనదేశంలోని పెట్టుబడిదారు ప్రయోజనాల కోసం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది వీటిని రద్దు చేయాలని కోరుతూ ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ, ఆప్కాస్ సంస్థల ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ లో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలో ఈ సమ్మె వ్యత్యాసం ఉంది 16 డిమాండ్లు ఉన్న అన్నిట్లోనూ లేబర్ కోడ్స్ అడ్డుకోవడమే ప్రధానమైన అంశం లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ కూడా బానిసత్వంలోకి నెట్టబడతారు. పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ ఆరోగ్య భద్రత పనిగంటలు వారాంతపు సెలవులు లీవులు తదితర హక్కులను కోల్పోతారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వేచ్ఛనిచ్చే లేబర్ కోర్టులో రద్దు కావాలి కొత్తగా ఫ్యాక్టరీల్లో తామనుకున్నంత కాలం కార్మిక చట్టాల అమలుకాకుండా నిర్దేశించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది కార్మిక హక్కులపై దాడి ఇది గొడ్డలి పెట్టు లాంటిది. కాబట్టి కార్మిక సమస్యలను పరిష్కారం దిశగా ప్రభుత్వాలు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో దేశంలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి చట్ట ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసే పనిని కాంటాక్ట్ కార్మికులు చేస్తే వారికి పర్మినెంట్ కార్మికుల వేతనాలు అలవెన్సులు బెనిఫిట్ లు ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చింది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపడం లేదు కాబట్టి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పెర్మనెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. ఈ కరపత్రం ఆవిష్కరణలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, అప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. చిన్నబాబు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వర్క్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజేంద్ర, కార్యదర్శి మురగయ్య, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాల సమస్యను పరిష్కరిస్తాం

## పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 3 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షానికి పాఠశాలలో ఏర్పడిన పలు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, కాంగ్రెస్ పార్టీ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, చెన్నయ్య, రాఘవేంద్ర, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్, పి. రామకృష్ణ, జంగిడి రఘు, పసుపుల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీసీ కుంటలో సమస్యలను పరిష్కరించండి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 3 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని స్టేజి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కురిసిన వర్షానికి నీళ్లు ఎక్కడ పడితే అక్కడ నిలిచి ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మల్లెల వెంకటన్న తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు దోమలతో వ్యాధులు వస్తున్నాయని ఆయన వివరించారు. ఇటీవల గ్రామంలో పందులు విపరీతంగా ఉండడంతో గుంతలలో పడి చనిపోతున్నాయని ఆయన వివరించారు. గ్రామంలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 3 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని, తీలేరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం గురువారం నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి తీలేరు మాజీ సర్పంచ్ రేవతమ్మ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భదరప్ప , మాజీ వార్డు మెంబర్ ప్రభాకర్ , రామచంద్రయ్య , వెంకట్ రెడ్డి ,హన్మిరెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ మర్యాదపూర్వకంగా కలిసిన జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు




**నేటి సాక్షి-హుజురాబాద్:** హుజూరాబాద్ ఏసీపీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత - జయపాల్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో మాధవికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ నెల 7న మండలంలోని చెల్పూర్ లో జరిగే కంటి వైద్య శిబిరానికి హాజరు కావాలని ఏసీపీని కోరారు.

# శక్తి పీఠం వారాహి దేవీ నవరాత్రులు ఉత్సవాలు

**శక్తి పీఠం వారాహి దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో దేశ విదేశాల్లో 10 వేల మంది భక్తులు**

**నేటి సాక్షి రామచంద్రాపురం :** మండలంలోని రాయలచెరువు వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలతో పాటు శ్రీ కిరాత వారాహీ దేవి మంత్ర హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ పీఠాన్ని సందర్శించి దేవతలకు మ్రొక్కులు తీర్చుకున్నారు అనంతరం పరమ పూజ స్వామి వారి మరియు పూజ మాతాజీ వారి ఆశీస్సులు పొందారు. అనంతరం బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరమపూజ్య శ్రీ స్వామివారి, పూజ్య శ్రీ మాతాజీ వారి ఆశీస్సులు పొందారు. పీఠ ప్రధాన కార్య నిర్వహణాధికారి వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పీఠ ప్రసాదాలను అందించారు సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఏడవ రోజు గురువారం దేశ విదేశాల నుండి సుమారు 10.000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు



# గోవిందరాజుల దేవాలయంలో అగ్ని ప్రమాదం దురదృష్టం

**అగ్ని ప్రమాదాన్ని సకాలంలో నివారించిన తిరుపతి విపత్తు నివారణ, అగ్నిమాపక అధికారులు , సిబ్బందికి అభినందనలు- నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి గోవిందరాజల దేవాలయ ప్రాంతంలోని సన్నిది వీధిలో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం. ప్రమాదం చోటు చేసుకున్న సన్నిది ప్రాంతాన్ని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డా శిరీష సందర్శించారు. నగర పాలక సంస్థ విపత్తు నివారణ, అగ్ని మాపక శాఖ అధికారి శ్రీనివాస రావుతో కలిసి అగ్ని ప్రమాదానికి గురైన షాపును మరియు సన్నిది వీధిలో ఉన్న ఇతర షాపులను సందర్శించి ఘటన కారణాలను అడిగి తెలుసుకున్నారు. షాపు నిర్వాహకులు అగ్నిప్రమాద శాఖ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వద్దు ఆలయ ప్రాంతంలో భక్తుల సందర్శన ఉంటుంది కనుక ఈ ప్రాంతంలో ఉన్న షాపులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని విపత్తు నివారణ అగ్ని మాపక శాఖకు ఆదేశం. రాత్రి జరిగిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో నివారించిన తిరుపతి విపత్తు నివారణ , అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని మేయర్ అభినందించారు. అదే సమయంలో



గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలో జరిగిన ఘటన నేపథ్యంలో నగరంలోని కీలక ప్రాంతాలలో ఉన్న షాపులలో నిబంధనలు పాటించే విధంగా చూడాలని మె-ంత్తం నగర పరిధిలో వాస్తవ పరిస్థితితులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తిరుపతి నగరం శ్రీవారి భక్తులు సందర్శించే ప్రాంతం కనుక ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. షాపు నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యం కల్పించాలని అదే సమయంలో నిబంధనలు పాటించే విషయంలో రాజీ ధోరణి ఉ ండకూడదన్నారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన షాపుతో సహా మొత్తం పరిస్తితి పై నివేదిక ఇవ్వాలని నగర పాలక సంస్థ విపత్తు నివారణ శాఖను ఆదేశించారు.

# కశ్మీర్‌లో దొరికిన ఫోన్‌ను బాధితుడికి అందజేసిన పోలీసులు

**CEIR టెక్నాలజీతో కశ్మీర్‌లో దొరికిన ఫోన్‌ను బాధితుడికి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు**

**నేటి సాక్షి కరీంనగర్, జూలై 3:** కరీంనగర్ రూరల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. సప్తగిరి కాలనీకి చెందిన అబ్దుల్ రెహమాన్ తన Moto Edge ఫోన్‌ను 2024, సెప్టెంబర్ 2వ తేదీన నగునూరులో పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు స్వీకరించిన రూరల్ పోలీసులు, CEIR (Central Equipment Identity Register) టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఆచూకీని గుర్తించేందుకు కృషి చేశారు. ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కశ్మీర్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు, దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గురువారం నాడు, రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి గారు పోగొట్టుకున్న ఆ Moto Edge ఫోన్‌ను దాని




యజమాని అబ్దుల్ రెహమాన్‌కు తిరిగి అప్పగించారు. తన ఫోన్ తిరిగి లభించినందుకు అబ్దుల్ రెహమాన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ఏ. నిరంజన్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజల సద్వినియం చేసుకోవాలి

**నేటి సాక్షి-హుజురాబాద్:** జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజరాబాద్ మండలంలో ఈనెల 3 నుండి 7వ తేదీ వరకు నిర్వహి స్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హుజురాబాద్ ప్రాంతంలో ని నిరుపేదలకు ఎలాంటి నేత్ర సమస్యలు ఉన్న బాగు చేయాలని సదుద్దేశంతో శంకర కంటి ఆసుపత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ జయన్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3వ తేది గురువారం జూపాక, 4వ తేది శుక్రవారం సిర్సపల్లిలో, 5వ తేది శనివారం పోతిరెడ్డి పేటలో, 7వ తేది సోమవారం చెల్పూర్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేత్ర సమస్యలున్న వారు తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని, పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తామని, అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిసా ్తమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సందర్భంగా కోరారు.



# ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించొద్దు

**కమిషనర్ ఎన్.మౌర్య**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి.రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశు ద్ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడిక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి



పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి , డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# పులి సంచరిస్తున్నది భయాందోళనలో ప్రజలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 3 :** నారాయణపేట జిల్లా లోని పేరపళ్ళ గ్రామంలో పులి సంచరిస్తుంది. రాత్రి సమయంలో గ్రామం చుట్టూ పక్కన పశు వుల షెడ్డు చాలామందికి ఉన్నవి ఎన్నో ఏళ్ల నుండి పశువుల షెడ్లలో పశువులు గేదెలు గేదె దూడలు ఆవులు దూళ్లు గొర్రెలు మేకలు ఎన్నో రకాల జీవాలను పెంచుకుంటున్నారు. ఈ ప్రాంతం ఏ క్లాస్ పురం, అవుదంబర్, ఫుట్పాక్ సజనాపురం ఉ డుములుగిద్ద అడవులకు దగ్గర ఉంటుంది. పులి సంచరించినట్లు అడుగులు ఉన్నందున చుట్టుపక్కల పొలాల్లో గ్రామస్తులు పులి అడుగుజాడలు చూడడం జరిగింది ప్రతిరోజు అక్కడ ఉన్న నాలుగు కుక్కలను తరలించకపోవడం జరిగింది. కాబట్టి ఫారెస్ట్ అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని పరిరక్షించి పులిని పట్టుకోవాలని కోరుతున్నారు. గ్రామస్తులు ఇట్టి విషయాన్ని ఉదయము 6 గంటలకు గ్రామస్తులు గ్రామ ప్రజలు భయభ్రాంతులను చెంది ఇట్టి సమాచారాన్ని భారతీయ కిసాన్ సాంగ్ కమిటీ సభ్యులకు నారాయణపేట శాఖకు తెలపడం జరిగింది. కావున అధికారులకు సూచనప్రాయంగా తెలుపుతున్నాము . రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ ఇట్టి సమాచారము తెర పల్లె గ్రామ గుట్ట మీది సుదర్శన్ తెలిపినందున వారి యొక్క ఫోన్ నెంబర్ పెడుతున్నాను

# ఆలయ నిర్మాణానికి విరాళం



**నేటిసాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్యగౌడ్):** గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మడేలేశ్వర ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి 11.వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో అల్లూరి శ్రీనాథ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరుకోలు వెంకట్, బుర్ర కనకయ్య, మాజీ ఎంపీటీసీ అటికెం రాజేశం గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, సంతు హనుమాన్ల శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**నేటిసాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని పారువేల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలాజీ నగర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 250. నోటుబుక్స్ 55.స్కూల్ బ్యాగ్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి ఇతరులకు సహాయం చేసే స్థితిలో ఉండాలని అవసరం ఉన్నచోట అవసరం ఉ న్నవారికి సేవ చేయడంలో ముందుండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి బద్దం మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వి. విజయ-పాల్ రెడ్డి, ఇఫ్తే కార్ అలీ, కిషన్ రెడ్డి,శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు ఏర్పాట్ల కి వినతి



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 3 :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లో వార్డు నెంబర్ (1) లో ప్రతి సంవత్సరం, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల జాతరకు ఏర్పాట్ల గురించి మహంకాళి ఆలయంలో నిర్వహించే బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే ఆలయం ప్రధాన రహదారిపై నిల్చి ఉన్న నీటి మడుగులను పూడ్చాలని బోనాల జాతరకు అవసరమైన ఏర్పాట్లు చూడాలని మున్సిపల్ కమీషనర్. ఎలుపుల రాజేందర్ కలిసి వినతి పత్రం సమర్పించడమైనది. ఈ. కార్యక్రమంలో. తెలంగాణ ఉద్యమకారుడు తాజ్ బాబా ఆలయ పూజారి ఓం ప్రకాష్ సత్తు.మరియు ముజాహిద్ హుస్సేన్, ఉషా ఉద్దీన్. జమీర్ మహమ్మద్ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు,

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
4 జూలై 2025


# కమ్మపల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

## కమ్మపల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :చంద్రగిరి నియోజకవర్గ రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామంలో గురువారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ప్రారంభించారుచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది కాలంలో ఏ యే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చాయని ప్రతి ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక యేడాది కాలంలో తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు దీపం పథకం, యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం, పేదలకు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ రాయలసీమకు



నవోదయం కర్నూలు హైకోర్టు బెంచి అసెంబ్లీలో తీర్మానం, 3873 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టుకు పనులు ఆరు లక్షల మూడు ఎకరాలకు నీరు ఓర్వకల్లు కొప్పర్తి పారిశ్రామిక వాడలు డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో రావిళ్ళ గిరిబాబు, సీనియర్ నాయకులు చిన్నబాబు చేకూరి జనార్ధన్ చౌదరి, నీలకంఠ చౌదరి, కొట్టే నరసింహా రెడ్డి, కొల్లంగుంట ముని రామిరెడ్డి కొట్టే ధనుంజయ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళి నాయుడు, మధుసూదన్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, మణి నాయుడు, బాల నాయుడు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# అమర రాజా గ్రూప్ ఉద్యోగుల వార్షిక వైద్య పరీక్షలు

## అమర రాజా గ్రూప్ తమ ఉద్యోగుల వార్షిక వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ రమాదేవి

**నేటి సాక్షి తిరుపతి :** అమర రాజా గ్రూప్ తమ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ మరియు నివారణాత్మక వైద్య సేవలపై నిబద్ధతను మళ్లీ నిరూపిస్తూ, ప్రతి సంవత్సరం లాగా ప్రధాన కార్యాలయం కరకంబాడి లో "మీ నంబర్లు తెలుసుకోండి, మీ ఆరోగ్యాన్ని తెలుసుకోండి" అనే థీమ్‌తో అమర హాస్పిటల్ సహాయంతో వార్షిక వైద్య పరీక్షల కార్యక్రమాన్ని గురువారం అమరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని , అమర్ రాజా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. చంద్రబాబు , అమర రాజా చీఫ్ సస్టైయినబిలిటీ ఆఫీసర్, ప్రశాంత్ తివారి, సీనియర్ లీడర్‌షిప్ బృందంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ అమర రాజా ఎల్లప్పుడు ఉద్యోగుల ఆరోగ్య భద్రత ను బాధ్యతగా తీసుకుంటుంది, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం తమ ఉద్యోగుల వార్షిక వైద్య పరీక్షలకు నిర్వహించి వారికి అవసరమైన సలహాలు సూచనలు అందించడంతో వారి ఆరోగ్య స్థితిగతులను వారికి




తెలియజేయడంలో ముందు ఉంటది.ఈ కార్యక్రమంలో తమ ఉద్యోగుల సాధారణ వైద్య పరీక్షలు ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, తద్వారా ఉద్యోగస్తులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడానికి అవకాశం ఉ ంటది. అదేవిధంగా ఉద్యోగాలు కూడా మీ ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడు శ్రద్ధ చూపి వ్యాయామం మరియు ఆహార అలవాట్లు పాటిస్తూ మీ ఆరోగ్యం పట్ల బాధ్యతగా వహించి ఉండాలని," అని అన్నారు.ఈ AME కార్యక్రమంలో ఉ ద్యోగులందరికీ సంపూర్ణ ఆరోగ్య పరిశీలనలు నిర్వహించబడతాయి సాధారణ మూల్యాంకనాలు, గుండె సంబంధిత ప్రమాదాల గుర్తింపు, జీవనశైలి సలహాలు మరియు అనుసరణ పరీక్షలు. ఈ ఏడాది ప్రత్యేకతగా విటాలిటీ ఇండెక్స్ అనే టూల్‌ను ప్రవేశపెట్టారు, ఇది నాలుగు ముఖ్య శారీరక ప్రమాణాల ఆధారంగా వ్యక్తుల ఆరోగ్య స్థితిని సంవత్సరానికోసారి అంచనా వేస్తుంది.

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**నేటి సాక్షి పాలేరు,జూలై 03:** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తొలుత ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12



లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ-సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ . నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది...!

**నేటి సాక్షి పాలేరు,జూలై 03 :** కూసుమంచి మండలం దర్మతండ గ్రామానికి చెందిన పరశురాం ఆదివారం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశు రాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి



స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

# మున్సిపాలిటీ కమిషనర్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 3:** దేవరకద్ర మున్సిపాలిటీ నూతన కమిషనర్ బి నరేష్ గురువారం మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కృష్ణం రాజు, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి దేవన్నసాగర్, జిల్లా కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి, నాయకులు చంద్రశేఖర్, రాచాల రాజు, కొండ వెంకటేశ్వర్ రెడ్డి,నాగి రెడ్డి, కెపిఆర్ యూత్ అధ్యక్షుడు, రాజు, వాకిటి ఆంజనేయులు, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజు, బల్సుపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జలకళ సంతరించుకుంటున్న కోయిల్ సాగర్ ప్రాజెక్టు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 3 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో గురువారం నీటిమట్టం 21.3 ఫీట్లకు చేరింది. గత కొన్ని రోజులుగా జూరాల నుండి కృష్ణా జలాలను కోయిల్ సాగర్ కు తరలిస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు తరలిస్తుండటంతతో కోయిల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు కోయిల్ సాగర్ ను చూడడానికి ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది.

# అంతర పంటల పైన అవగాహన



**నేటి సాక్షీ చెన్నూర్ టౌన్:** చెన్నూరు సహాయ వ్యవసాయ సంచలకుల కార్యాలయం లో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం లో భాగంగా ఆత్మ చైర్మన్ రఘునందన్ రెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా రాంరెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని కల్పన మేడం సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి యామిని చెన్నూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో ఉచితంగా రైతులకు కందులను పంపిణీ చేసీ రాబోయే రోజుల్లో పప్పు దినుసుల సాగు విస్తీర్ణం పెంచాలని, పంట మార్పిడి చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ పత్తిలో అంతర పంటగా కందులు వేసుకోవడం వలన ఆదాయం పెరిగి లాభసాటి వ్యవసాయం తో ముందుకు వెళ్ళాలని పామ్ ఆయిల్ సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ అంతరపంటలు వేసుకొని రైతులు అధిక దిగుబడును సాధించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డులో ప్రతి ఒక్క రైతు కూడా నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ

## కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి

**నేటిసాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని ఎరువుల దుకాణాలను ప్రాథమిక వ్యవసాయ సొసైటీ నితనిఖీ చేశారు,ఈ వానకాలానికి సరిపడా ఎరువులు ఉన్నాయని, రైతులు అనవసరంగా ఆందోళన చెందవద్దని, మరియు ఎక్కువ తీసుకెళ్లి ఇంట్లో పెట్టుకోకుండా అవసరానికి సరిపడేంత ఎరువుల కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఏడిఏ న్. శ్రీధర్ మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, పాల్గొన్నారు.

# మంచినీళ్లకు అంతరాయం

**నేటి సాక్షి కాగజనగర్. జూలై 3 :** ఇందుమూలంగా పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా స్థానిక ఎల్లా గౌడ్ వాటర్ ట్యాంక్ వద్ద పంపింగ్ మెయిన్ పైప్ లైన్ లీకేజి ఏర్పడి వార్డు నెంబర్ 7,8,9,10,11,21,22,23,24 లలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడు చున్నది . అత్యవసర దృష్ట్యా మరమత్తులు పనులు చేపట్టడం జరుగుతుంది.కావున వార్డు నెంబర్. .7,8,9,10,11,21,22,23,24 లలో నీటి సరఫరా చేయుటకు ఇంకను 2 రోజులు అవుతుంది. నీటి సరఫరా చేయుటకు అంతరాయం కు చింతిస్తున్నాము. కాగజ్నగర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ఒక ప్రకటనలో. తెలిపినారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## లక్ష పుష్పార్చన పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 3 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఈనెల 6,7 తేదీలలో లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఆషాడ శుద్ధ శయనేకాదశి (తొలి ఏకాదశి) పర్వదిన వేడుకలను పురస్కరించుకొని దేవస్థానంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 6న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 6:30 కు స్వామివారికి, అమ్మవారికి పంచామృతాభిషేకం, 9 గంటలకు విశ్వక్ సేవ, పుణ్యవాచనం, 10 గంటలకు కురుమూర్తి స్వామి వారికి లక్ష పుష్పార్చన,7 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన,8 గంటలకు ప్రదోషకాలం పూజ, 9 గంటలకు తీర్థ ప్రసాద వితరణ, 10 గంటలకు అఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ఈనెల 7న ఉదయం 7 గంటలకు శ్రీ స్వామివారికి సహస్రనామార్చన, 9 గంటలకు మహా నివేదన, 9:30 గంటలకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వామివారికి జరుగు సహస్ర పుష్పార్చన జరిపించ తలచిన భక్తులు రూ.151 రుసుము చెల్లించి వారి గోత్రం పేరు దేవస్థానంలో నమోదు చేయించుకోవాలని వారు కోరారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృప కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## తోటి మిత్రుడి కుటుంబానికి ఆసరా



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన నేష వీరేష్ గత నెల 24 తారీఖున ట్రాక్టర్ ప్రమాదంలో మరణించడం మరణించారు ఈ విషయం తెలుసుకొని తోటి మిత్రులు అందరు కలిసి ఇంటికి వెళ్లి, మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 45602 /- రూపాయల ఆర్థిక సహాయం చేసి, మృతుని కుటుంబ సభ్యులను ఆదుకోని వారికి ధైర్యంగా కుటుంబానికి అన్ని వేళలో తోడుగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంసలి హరికృష్ణ. శ్రీనివాసులు సాగర్ మోనే వీరేష్ పరుష తిమ్మప్ప చంద్రశేఖర్ కృష్ణమూర్తి శ్రీకాంత్ హనుమంతు విజయ్ మోహన్ మంజునాథ్ సతీష్ ఈరప్ప తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ సభ కార్యకర్తలు తరలి రండి

### హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే బహిరంగ సభ కార్యకర్తలు తరలి రండి-
### అజ్మీరా శ్యాం నాయక్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 3 :** ఈనెల 4న కాంగ్రెస్ రాష్ట్ర. మహా. సభకు పార్టీ శ్రేణులు తరలి రావాలి:అజ్మీరా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజక వర్గం కార్యకర్తలు. ఈ నెల హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో ఈనెల 4న జరిగే రాష్ట్ర కాంగ్రెస్ సభకు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి పార్టీ శ్రేణులు అధికంగా తరలి రావాలని శ్రీ అజ్మీరా శ్యామ్ నాయక్ కోరారు.ఈమేరకు శ్యామ్ నాయక్ క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.గ్రామ స్థాయి పార్టీ శ్రేణులతో మమేకం కావాలనే ఉద్దేశంతో పార్టీ సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలం గాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తదితర అధినేతలు హాజరు కానున్నట్లు తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ పటిష్టత, నాయకత్వ బాధ్యతల నిర్వహణ తదితర అంశాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికి భరోసా కల్పిస్తారని తెలిపారు.

## మోడల్ స్కూల్ లో తనిఖీలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఈరోజు బెజ్జంకిలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు హాస్టల్‌ను స్పెషల్ ఆఫీసర్ ఏ. మల్లేశం సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోని హాస్టల్, పాఠశాల మధ్యాహ్న భోజన కేంద్రాన్ని పరిశీలించారు. భోజనంలో వాడుతున్న బియ్యం నాణ్యత, కూరగాయల తాజా స్థితి, వంటశాల మరియు పరిసరాల పరిశుభ్రతపై సమగ్రంగా సమీక్షించారు. వంటశాల చుట్టూ గడ్డిని తొలగించి, పరికరాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఇందులో భాగంగా హాస్టల్, వంటగది, బాత్‌రూంలను పరిశీలించి శుభ్రత మెరుగుగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలోని తరగతిగదులు, టాయిలెట్లు, ఆవరణ పరిసరాలను పరిశీలించి తగిన సూచనలు, జాగ్రత్తలు తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇంచార్జ్ కవిత, ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత పాల్గొన్నారు.

## లబ్ధిదారు ఇంటికెళ్లి చెక్కులిచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** అనారోగ్య సమస్యల కారణంగా మంచానికే పరిమితమైన గన్నేవరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన యాళ్ల స్వామిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రెండు బిల్లులకు లక్షా 30.వేల రూపాయలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి ఆ రెండు చెక్కులను అందజేశారు.గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మందికి 16,29,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని గురువారం గన్నేరువరం రైతు వేదికలో లబ్ధిదారులకు ఆయన చెక్కుల రూపంలో అందజేశారు.సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్నపుడు యాళ్ల స్వామిరెడ్డి చెక్కుల కోసం రాలేకపోవడానికి గల కారణాలు తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి అక్కడి నుంచి నేరుగా పారువెల్ల లోని యాళ్ల స్వామిరెడ్డి ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎప్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విషయంలో కొందరు అక్కసుతో పనిగట్టుకొని దుష్ప్రచారం కొనసాగిస్తున్నారన్నారు. ఈ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. చెక్కుల పంపిణీలో పారదర్శకత పాటిస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం నిరీక్షించాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకున్న తక్కువ సమయంలోనే ఆర్థిక సహాయాలు మంజూరవు తున్నాయని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి ,పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ వ్యవస్థ సజావుగా నడవడంలో మెకానిక్‌ల పాత్ర ఎంతో కీలకం

### ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ):** గద్వాల:-మెకానిక్ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ నందు మోటర్ సైకిల్ మెకానిక్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆహ్వానించారు. వారి అసోసియేషన్ కార్యాలయ లో ట్రాఫిక్ ఎస్ఐ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ... మోటార్ మెకానిక్‌ల సేవలను కొనియాడారు,అలాగే వారి పని యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు.మెకానిక్‌ల సేవలను ప్రశంసిస్తూ, వారు సమాజానికి చేస్తున్న కృషిని కొనియాడారు. ట్రాఫిక్ వ్యవస్థ సజావుగా నడవడంలో మెకానిక్‌ల పాత్ర ఎంతో కీలకమని, వారి కృషిని గుర్తించి గౌరవించాలని ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు. అలాగే, ఈ సందర్భంగా మెకానిక్‌లకు అభినందనలు తెలిపారు. పట్టణంలో వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపవలెను అని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాన్, సీనియర్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ మెకానికులు ఇక్బాల్, మధు, జాఫర్,శాలం, బద్రి, బాబు, మహబూబ్, పరశు రాం, శ్రీనివాస్, అయూబ్, సుదర్శన్, సాదిక్, ఉమర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలపై ఏంపిడిఓ కు వినతి పత్రం అందజేత

### మండలంలో వివిధ సమస్యలపై ఏంపిడిఓ కు వినతి పత్రం అందజేత



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో మంగపేట బీజేపీ బూత్ అధ్యక్షులు ఎడ్లపల్లి సాయిరాం ఆధ్వర్యంలో బుధవారం మండలంలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు సీసీ రోడ్లు వర్షాకాలంలో మంచినీటి సమస్య రెవిన్యూ సదస్సు రేషన్ కార్డ్స్ రాజీవ్ యువ వికాసం అనేక ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందాలని పలు సమస్యలపై బీజేపీ మండల శాఖ నాయకులు మండల ఎంపీడీఓ బద్రు నాయక్ ను కలిసి గ్రామ సమస్యలపై వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది మండల ఎంపీడీఓ పలు సమస్యల మీద సానుకూలంగా స్పందించడం జరిగింది ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందేటట్టు పథకాలు పొందే విషయంలో ఎలాంటి అక్రమాలు అవినీతి కి తావు లేకుండా తగు చర్యలు వీలైనంత తొందరగా తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా , జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస రావు మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకీ మండల ప్రధాన కార్యదర్శి బోల్లికొండ సాంబయ్య బాలగాని కొమరయ్య కర్రి శ్రీనివాస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటీ నవీన్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ గోమాస సావిత్రి పాల్గొన్నారు.

## బిజెపి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేంద్ర బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగానే జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. గురువారం ధరూర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను ఎటువంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్ లో ఆమోదించుకున్న కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్,విధి నిర్వహణలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ను 2020 సెప్టెంబర్ లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమోదించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్ లకు కు వ్యతిరేకంగా బాయ్ కాట్ చేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మిక వర్గ హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన వంటి మహమ్మారితో దేశ కార్మిక వర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డిదారిన ఏటువంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.కేంద్రానికి కార్మికుల ఉపాధి భద్రత ఆరోగ్యం విషయంలో కనీస బాధ్యత లేకుండా ఇష్టా రీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ద్వారా రక్తం చిందించి సాధించుకున్న హక్కులను అప్రజాస్వామికంగా రద్దు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకునేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయకులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారులకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్ లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. కావున లేబర్ కోడ్ ల రద్దు కొరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ధరూర్ మండల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దరూరు మండల సీఐటీయు నాయకులు మేకల నర్సింహా మోష నాయకులు రంగన్న, హమాలీ గ్రామ పంచాయతీ కార్మికులు శంకరన్న సవారన్న బజారమ్మ మహేశ్వరీ రంగన్న గ్రంథాలయ కార్మికుడు గోవిందు అశోక్ తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతో ఉప్పేర్ నరసింహ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
4 జూలై 2025


# సామాజిక సేవలతో మానసిక సంతృప్తి

## లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ రవీంద్ర ప్రసాద్

**నేటి సాక్షి, బెజ్జంకి:** సేవ చేయడానికి మనస్సు ఉంటే చాలు, డబ్బు అవసరం లేదు. సామాజిక సేవ చేయడం వల్ల కలిగే మానసిక సంతృప్తి అనిర్వచనీయమని లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ఏళ్లుక రవీంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా మార్గం అనేది ప్రతి ఒక్కరిలో ఉండాలి. చిన్నచిన్న చర్యలతో కూడా సమాజంలో మార్పు తీసుకు రావచ్చన్నారు. కార్యక్రమాల్లో భాగంగా క్రాసింగ్ కృపాభవన్ లోని విద్యార్థులకు, గాగిల్లాపూర్ అనాథాశ్రమం లో అల్పాహారం, స్థానిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే, పత్తికుంటపల్లి, తాళ్లల్లపల్లి పంచాయతీ ల్లో సిబ్బందికి స్వెట్టర్లు, గన్నేరువరం పాఠశాల లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ది సత్యనారాయణ, బాబాయి మాత, వెగ్గలం జానకిరాములు, జిల్లా క్యాబినెట్ సభ్యులు మోహన్ రెడ్డి, నారెడ్డి పద్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించాలి

## మండల పురుగుల మందు డీలర్ల తో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**నేటి సాక్షి పాలేరు , జూలై 03 :** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతువేదికలో ఎరువులు , పురుగుమందులు విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్లకు లోబడి వ్యాపారం చేయాలని, నిబంధనలను ఎవరు అతిక్రమించవద్దని సూచించారు. రైతులకు నానో యూరియా, నానో డీఏపీ పై అవగాహన కల్పించాలని , వాటి ద్వారా కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలని సూచించారు. ఎరువుల డీలర్లు అందరూ తప్పనిసరిగా రైతు వారీగా యూరియా రిజిస్టర్లు పొందుపరచాలని సూచించారు. ఎరువుల విక్రయం కేవలం పీవోఎస్ మెషిన్ వారే మాత్రమే జరపాలని సూచించారు. అనంతరం కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా నమోదు పూర్తి చేయాలని సూచించారు. పామాయిల్ సాగుకు రైతులను ప్రోత్సహించాలని, క్లస్టర్ వారిగా ఇచ్చిన టార్గెట్ ను సరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి వాణి, టెక్నికల్ ఏవో అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, మరియు చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్ మరియు ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు కురుమలగూడ జెఎన్ ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు. పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయి నా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బాబు గారు.. తప్పుడు కేసులు పెట్టడం మానేయండి

- సింగయ్య హత్య ప్రభుత్వ హత్య
- వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికారి ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** కుటమి ప్రభుత్వం వచ్చి 13 నెలల కాలం అవుతున్న ప్రజా సంక్షేమం మరిచారు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూనే ఉన్నాదీ అని వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పల్నాడు యాత్రలో భాగంగా సింగయ్య అనే అతను ఇతర వెహికల్ తగిలి పడిపోగా అక్కడ ఉన్న ప్రజలు హాస్పిటల్ కి తీసుకెళ్దాం అని చెప్పగా పోలీసువారు వద్దు అంబులెన్స్ కు ఫోన్ చేశాము అంబులెన్స్ వస్తుంది మీరెవరు తీసుకు వెళ్ళవలసిన అవసరం లేదని పోలీసులు చెప్పి అంబులెన్స్ ఎక్కించారు సింగయ్య ఫోన్ దొరా తన భార్యతో నాకు కారు తగిలింది నేను హాస్పిటల్ కి వెళుతున్నాను అని ఫోన్ ద్వారా తన భార్యకు యోగక్షేమాలు తెలియజేశారు జగన్మోహన్ రెడ్డి గారిని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడు చంద్రబాబు నాయుడు గారు నిజానికి మొదటి ముద్దాయి చంద్రబాబు గోదావరి పుష్కరాల్లో పబ్లిక్ సిటీ కోసం 29 మందిని హతమార్చారు ఇరుకు సందుల్లో మీటింగ్లు పేట్టి ఎనిమిది మందిని హత్య చేశారు వైకుంఠ దర్శనానికి వెళ్లగా క్యూలైన్లలో ఆరు మందిని తొక్కించి చంపించారు వీటన్నిటిని చంద్రబాబు నాయుడు మీద ఎందుకు కేసు కట్ట కూడదు అతనినీ ఎందుకు ముద్దాయి చేయకూడదు చంద్రబాబు నాయుడు గారినీ.. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు వెళ్లడాన్ని అడ్డుకొని ఎలాగైనా అడ్డుకోవాలని కుట్ర చేశారు కూటమి నేతలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా బలమున నాయకులు ప్రజాబలం చేసి ఉరవలేకనే కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాది కూటమి ప్రభుత్వంలో బాబు గారు చెప్పినట్టు చేయలేకపోగా కొందరు ఐఏఎస్ అధికారులను ఇబ్బందులకు గురి చేసి వారే తనంతట తాను రాజీనామాలు పెట్టి వెళ్లిపోయే పరిస్థితి ఉంది ఆంధ్ర రాష్ట్రంలో ఐఏఎస్ ఐపీఎస్ లకే తలనొప్పిగా మారిందంటే కూటమి ప్రభుత్వం ఎంత దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారో ప్రజలంతా కూడా గమనిస్తున్నారు భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన గుణ-పాఠం చెప్పడానికి ప్రజలంతా సంసిద్ధమవుతున్నారు పదుల సంఖ్యలో ఇంతమందిని హత్య చేసిన చంద్రబాబు నాయుడుకి తప్పకుండా ఈ పాపాలను తగులుతాయి పశ్చాతాపడే రోజులు వస్తాయి వీటన్నిటికీ శిక్ష మానవుడు వేయలేకపోయినా కూడా దేవుడనేవాడు తప్పకుండా విధిస్తాడు అని చనిపోయిన వాళ్ళ బంధువులందరూ కూడా వేడుకుంటున్నారు ఇకనైనా చంద్రబాబు నాయుడు రెడ్ బుక్కు రాజ్యాంగం పక్కనపెట్టి ప్రజా సంక్షేమ వైపు మొగ్గు చూపాలని కోరుతున్నాం అని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిభ్యుల విజయభాస్కర్ అన్నారు..




### ఎస్ టి...ఎస్ సి ల పై దాడులు అమానుషం

జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక ఎస్సి కుటుంబాన్ని అజయ్ కుమార్ అతని భార్యను మహిళ అనికూడా చూడకుండా రవిక చించి చీరను చించి లాగి అమ్మనా బూతులు తిడుతూ వాళ్ళని కొట్టరు ఇంత దారుణంగా తయారైనది కూటమి ప్రభుత్వంలో ఎస్టీ ఎస్సీ ల పైన దాడులు చేస్తున్నారు కూటమి నాయకులు ఇకనైనా ఈ దాడులు ఆపకపోతే ఎస్టీ, ఎస్సీ లత ఏకమై చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. మేధావుల సంఘం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్. వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్. శివారెడ్డి. పలువురు పాల్గొన్నారు

# పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసి బస్సు

## డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం దావన్పెల్లి నుండి జగిత్యాలకు వెళ్లే ఆర్టీసి బస్సుకు గురువారం ప్రమాదం తప్పింది. దావన్పెల్లి నుండి కట్కాపూర్ మీదుగా దాదాపు 40మంది ప్రయాణీకులతో జగిత్యాల వెళ్లుతున్న బస్సు కట్కాపూర్ తాట్లవాయి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతినగా హఠత్తుగా బస్సు రోడ్డు ప్రక్కన ఉన్న పోలాల్లోకి వెళ్లి ఆగిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆనంతరం గ్రామస్తులు, ప్రయాణీకుల సహకారంతో బస్సును మళ్లీ బయటకు తీసి జగిత్యాలకు పంపించారు.

# బిజెపి రాయికల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశానుసారము గురువారము రాయికల్ మండల అధ్యక్షుడు ఆకులమహేష్ బిజెపి మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శి గా బండారి సాయిరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు గా మోత్కూరి శ్రీనివాస్. వట్టిమల్ల శ్రీను, ఉడుత రవీందర్, సంకోజీ మహేష్, కార్యదర్శులు గా గడ్డం సబితా, సుంకిశాల సత్తయ్య, ముడపెల్లి వేణు, నల్లాల శేఖర్, కోశాధికారీగా చింత రాజేష్ మరియు 46 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, ఎంపీ ధర్మపురి అరవింద్ , మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మాజీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు లకు కృతజ్ఞతలు తెలిపారు

# గురుకుల పాఠశాల తనిఖీ

## చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల కేంద్రంలోని గొల్లపల్లి వద్ద గల గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో “బడి బాట” కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా తరగతి గదులు, వంట గది, బాత్రూమ్ తనికి చేశారు. తనిఖీలో ఆహార నాణ్యత కరువైన వైనం వెలుగు చూసింది నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్య దెబ్బతింటే బాధ్యులు ఎవరు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూలపల్లి పృథ్వీరాజ్, రవికుమార్( ఆర్కె ), యం.డి ఆసిఫ్, ఉప సర్పంచ్ భాస్కర్, అప్పారెడ్డిగూడెం కార్తీక్ , యం.డి అమాన్, సైఫ్ అలీఖాన్, యు.అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్ర



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో గురువారం సాయంత్రం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రకు మంచి స్పందన లభించింది. రాయికల్, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి కృష్ణ భక్తులు తరలివచ్చి ఈ యాత్రలో పాల్గొన్నారు. స్థానిక అంగడి బజార్ నుండి గాంధీచౌక్ మీదుగా శివాజీ ఏరియా వరకు రథయాత్ర సాగింది. మహిళలు మంగలాహారతులతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. కృష్ణ భక్తుల ఆటపాటలు పట్టణవాసులకు ఎంతగానో అలరించాయి.

# దొంగిలించబడిన ద్విచక్ర వాహనాలను బాధితులకు అప్పగింత

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగిలించబడిన 10 ద్విచక్ర వాహనాలను సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన 2024 డిసెంబర్ నెల నుంచి ఇప్పటి వరకు దొంగిలించి నడుపుతున్న 10 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు (బాధితులకు) అప్పగించడం జరిగింది. అందులో భాగంగా గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు మహబూబాబాద్ కి చెందిన ద్విచక్ర వాహనాన్ని అట్టి వాహన యజమానికి అందించడం జరిగింది. TS26F 2961 నంబర్ గల ఈ వాహనం దొంగిలించబడింది అని 2022 మే నెలలో మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. ఇప్పటి వరకు అప్పగించిన 10 ద్విచక్ర వాహనాలలో,9 వాహనాల పై కరీంనగర్ 1టౌన్, కొండాపూర్, సదాశివపేట, రాజన్నసిరిసిల్ల, ఆకివీడు (ఆంధ్రప్రదేశ్), ధర్మసాగర్, సుబేదారి, గోదావరిఖని, మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ల లో ఎఫ్ ఐ ఆర్ కాబడినవి. మరియొక వాహనం కాటారం (భూపాలపల్లి జిల్లా) కి సంబంధించినది. వాహనాలతో పాటు దొరికిన నేరస్తులను సంబంధిత పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఇట్టి కార్యక్రమానికి టి. సత్యనారాయణ ఏ సి పి ట్రాఫిక్ వరంగల్ మరియు హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది హాజరవటం జరిగింది.



# సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

**సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం పెరుమాళ్ళుపల్లి లో ప్రారంభోత్సవం చెసిన టిడిపి నాయకులు**


**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) వెదురుకుప్పం :** మండలంలోని పెరుమళ్ళుపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన మురళి ఆధ్వర్యంలో ప్రారంభించారు, అనంతరం ఇంటింటికి వెళ్లి సూపరిపాలనలో తొలిఅడుగు చేసిన కార్యక్రమాలు వివరించారు అనంతరం కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ టిడిపి మాజీ టిడిపి జిల్లా కార్యదర్శి మోహన మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాలు రైతు సంక్షేమ, అన్నా క్యాంటీన్లో పునరుద్ధరణ అన్నదాత సుఖీభవ సబ్సిడీ విద్యుత్,గుంతలు లేని రోడ్లు, ఇన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు చేస్తుంటే వైసీపీ నాయకులకు కళ్ళు కనిపించలేదా వైసీపీ నాయకులు వస్తే ఇంటింటికి తీసుకెళ్లి చూపిస్తామని మోహన్ మురళి అన్నారు త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి మునిచంద్రారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కిషన్ చందు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్,క్లస్టర్ ఇంచార్జి చెంగలరాయలరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కార్యదర్శి వెంకటేష్, చెంగల పండురెడ్డి, శ్రీనివాసులు, తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలయ్య, ఏ.ఎం.సి.రెడ్డి, ధర్మారెడ్డి మోహన్ రెడ్డి, ముని రాజారెడ్డి బుజిబాబు, మురళీ మోహన్, మనోహర్ నాయుడు, చిరంజీవి నాయుడు, జయచంద్రా రెడ్డి, బృహస్పతి రెడ్డి, లవకుమార్, విశ్వనాథరెడ్డి సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు



# ప్రవేట్ స్కూల్ పై చర్యలు ఏవి?

**తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టిఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు స్కూలు చట్టవిరుద్ధంగా స్కూల్లో ముందర ఇష్టం వచ్చినట్లు టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్ డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తూ ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే దిక్కారంతో ఉన్నటువంటి ప్రవేటు స్కూల్ ల పైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్నటువంటి స్కూల్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకి వెళ్తుందని వారికి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్ . పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# ఆటో కార్మికులపై ఆర్టీఓ వేధింపులు ఆపాలి

**టీయూసీఐ డిమాండ్**

**నేటి సాక్షి,నారాయణపేట,, జులై 3 :** ఆటో కార్మికుల పై ఆర్ టీ ఓ మరియు పోలీసుల వేధింపులు ఆపాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఎస్. కిరణ్, బోయిన్ పల్లి రాము డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యలపై టీయూసీఐ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో సింగారం గేట్ నుండి ఆటో ర్యాలీ నిర్వహించి ఆర్ టీ ఓ కార్యాలయం ముట్టడి చేశారు ఈ ముట్టడి కి తెలంగాణ ప్రగతిశీల ఆటో మరియు మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. నర్సింహా అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ ఆటోలకు ఏ చిన్న సామాను లేకపోయినా వేలల్లో ఫైన్ రాస్తున్నారు ఇది సరికాదు అన్నారు, ఫిట్ నెస్, లేదని ఇన్సూరెన్స్ లేదని వేదిస్తున్నారన్నారు, ఆటో కార్మికులు ఎవరూ కూడా ఆటోలమీద సంపాదించడం లేదు కేవలం పొట్టకూటి కోసమే వాటిని నడుపుతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మహిళలకు ఉచిత బసు ప్రయాణం పెట్టిన తరువాత డీజిల్ కూడా సరిగా వెళ్లడం లేదు అన్నారు. ఆటోలు నడిపేవారంతా డిగ్రీలు ఉన్న నిరుద్యోగులే అన్నారు. కావున వారిని వేసించడం తగదు అన్నారు. దింతో పాటే ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపెస్టో లో ప్రకటించినట్లు ఆటో కార్మికులకు నెలకు పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పట్టణ కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. కాశీనాథ్, సహాయ కార్యదర్శి ఎదిరింటి నర్సిములు, జిల్లా నాయకులు కెంచి నారాయణ, సాదిక్, సలీం, ప్రశాంత్, హాజీ మలాంగ్ తాయప్ప, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి,ఆటో కార్మికులు సాబెర్, భాస్కర్ రెడ్డి, వెంకటప్ప, మాణిక్యప్ప, మల్లేష్, రాజు, శ్రీను, రాము యూసుఫ్, వెంకటప్ప, శివ, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఐదేళ్లలోపు పిల్లలంతా అంగన్వాడీ కేంద్రాల్లో ఉండాలి

**జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్**



**నేటిసాక్షి, రాయికల్ :** ఐదేళ్లలోపు చిన్నారులందరు అంగన్వాడీ కేంద్రాల్లో ఉండేలి చూడాలని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. రాయికల్ మండలం బోర్నపెల్లి, ఇటిక్యాల, రాయికల్ గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్సెంటర్లు, పాఠశాలగదులు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, చిన్నారులను కేంద్రాల్లో చేర్పించాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్సెంటర్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. వీరి వెంట ఎంపిడిఓ బింగి చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఆర్ఐ పద్మయ్య, పిఆర్ఎఇ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్స్ వద్దు

**ఎన్సిసి విద్యార్థుల వినూత్న ప్రచారం**



**నేటిసాక్షి, రాయికల్ :** అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచి రహిత దినోత్సవ సందర్భంగా గురువారం రాయికల్ పట్టణంలో వివేకవర్ధిని హైస్కూల్ ఎన్సిసి విద్యార్థుల వినూత్న ప్రచారం చేపట్టారు. పట్టణంలోని వివిధ షాపులకు వెళ్లి ప్లాస్టిక్ కవర్స్ వద్దు.. బట్ట సంచులే ముద్దు... అనే నినాదంతో ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే కాలుష్యం, నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు.

# పోచమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కి విరాళం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ వాటర్ ప్లాంట్ సంఘం నిర్వహకులు పోచమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి రూ. 20వేలు నగదుని అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ చేతుల మీదుగా పోచమ్మ ఆలయ కమిటీ కోశాధికారి కొమ్ము దిలిప్ కుమార్ కి గురువారం అందచేశారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు వస్తు, ధన, శ్రమ రూపేనా సహకరించి మన సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ సభ్యులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగ కు వసతులు కల్పించాలి

**వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ సమీర్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేపేట గ్రామంలో అబ్దుల్ సమీర్ మాట్లాడుతూ... ఈనెల 5 6 తేదీలలో పీర్ల పండగ సందర్భంగా పరిసరాలు శుభ్రం చేయించాలని మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,మొహర్రం ఉత్సవ కమిటీ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ జలాలుద్దీన్,. కమిటీ సభ్యులు. మహమ్మద్ హబీబ్దిన్,మహమ్మద్ అలీ,మొహమ్మద్ ఆబిద్,మహమ్మద్ అర్బాస్, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా పనిచేద్దాం

## పేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 3 :** నారాయణపేట నియోజకవర్గంలో దామరగిద్ద మండలంలోని గడిమున్కన్ పల్లి లో జరిగిన మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమంలో గౌరవ మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.యస్.పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ. యస్. రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా మనం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు చేసింది ఏమీలేదు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ది కానీ ప్రజలకు ఏమీ లేదు అని అన్నారు. దయచేసి మన నాయకులు, కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండండి మీ ఊర్లోనే ఉండి ప్రజలలో ఉండాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# బిసి కమ్యూనిటీ హాల్ భవన పనులకు శంకుస్థాపన

## బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సంకల్పం గట్టిగా ఉంటే ఎంతటి పని అయినా సాధించవచ్చని అందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఒక నిదర్శనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బీమారం 55వ డివిజన్ లో ఎంపీ నిధుల నుండి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనుకులకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ జ్ఞాపకార్థంగా గురువారం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుని త్వరలో ప్రారంభించుకో బోతున్నామని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ కోసం సుభాష్ ఎంతగానో కృషి చేశాడని వారి సంకల్పం వల్లే ఈ రోజు సాధ్యం అయ్యిందన్నారు. సుభాష్ ఇప్పుడు మన మధ్యలో లేక పోవడం బాధాకరమని అన్నారు. మరో రెండు నెలల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సుభాష్ కుటుంబ సభ్యులు వారి వ్యక్తిగతంగా సహాయం కొరకుండా అందరికి ఉపయోగపడేలాగా వారి జ్ఞాపకార్థంగా కమ్యూనిటీ హాల్ ఉండాలని కోరుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా సుభాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఇటీవల పలువురు జర్నలిస్ట్ ల ఆకాల మరణాలు తనను ఎంతో బాధించాయని ఎంపీ అన్నారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా పని చేస్తున్న జర్నలిస్టు సోదరులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత – వెంకటేశ్వర్లు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ కంపెనీ యూనిట్ ప్రారంభించారు

## మలబార్ గోల్డ్ కంపెనీ ఓపెనింగ్ పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. ప్రముఖ గోల్డ్ కంపెనీ తమ బంగారు ఉత్పత్తులకు నిలయంగా మారే విధంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మహేశ్వరం మండలం కేసీ తండా గ్రామంలో మలబార్ గోల్డ్ కంపెనీ కార్యకలాపాల యూనిట్ ప్రారంభించారు. ఇప్పటికే కేఎల్ఆర్ ఆధ్వర్యంలో స్కిల్ యూనివర్సిటీ పనులు సహా ఫ్యూచర్ సిటి పనులు, మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు.

# పారిశ్రామిక రంగం అభివృద్ధి కి ప్రోత్సాహకాలు

## మహేశ్వరంలో మలబార్ గ్రూప్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు.మహేశ్వరం జనరల్ పార్క్‌లో మలబార్



గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం, రంగాల వారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. “తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం.ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కడి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం.రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమ-వసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న తెంగాణ రైజింగ్ 2047 (తెలంగాణ రైసింగ్ 2047) విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు.ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది. బంగారం వ్యాపారం మంచి పేరున్న మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోష కర పరిణామం. సరైన ప్రాంతంలో, సరైన రాష్ట్రంలో మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను ప్రారంభించింది..” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ గారు, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ , వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బెల్లం పటిక స్వాదీనం



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 3 :** కె. రఘురామ్, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఆదిలాబాద్ మరియు.జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి శ్రీ బి.జ్యోతి కిరణ్. అదేశాల మేరకు కాగజ్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లోని చింతలమానేపల్లి మండలములోని నాటాసారాయి తయారీదారులు మరియు ముడిసరుకు రవాణాదారులపై దాడులు నిర్వహించి (10) లీటర్ల నాటుసారాయి, నాటుసారాయి తయారీలో వాడే (1800) కిలోల పటికను, (100) కిలోల బెల్లమును మరియు నాటుసారాయి, బెల్లము, పటిక రవాణా చేసే హెూండా యాక్టివా స్కూటీ మరియూ మహీంద్రా జెనియో వాహనాలని స్వాదినపరుచుకొని (200) లీటర్ల బెల్లం పానకమును ద్వంసం చేసి ఇద్దరు వ్యక్తులు జాటోత్ నారి బాయి(రణవెల్లి) మరియు అజ్మేర శ్యామ్‌లాల్(లంబడిహెట్టి) లపై కేసు నామోదు చేసినట్టు ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు. పట్టుబడిన ముడిసరకు విలువ సుమరు లక్ష రూపాయాలు ఉంటుంధని, ఈ దాడులలో SI T P.లోభానంద్, సురేష్ సిబ్బంధి కె.మల్లేష్, ఎం.సతీష్ పాల్గొన్నారని తెలిపారు.

# కస్తూరిబా బాలికల కళాశాల ప్రారంభం




**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 3 :** నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మరియు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థినిలు చదువులలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ.



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బొల్లిశెట్టి లక్ష్మణ్ తండ్రి బొల్లిశెట్టి రాజయ్య అనారోగ్యంతో మరణించగా, వేణుగుమట్ల గ్రామానికి చెందిన కొప్పుల సంజీవ్ అనారోగ్యంతో గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబాలని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ కోంద్ర గంగారెడ్డి రెవెల్ల సత్యనారాయణ గౌడ్ కొండ వెంకటేష్ గౌడ్ రాజారావు నేరెళ్ళ దేవేందర్ గౌడ్ స్వామి లింగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నక్క రాజయ్య రాజు రాజేదర్ రమేష్ నరేష్ నేరెళ్ళ మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా తెలుగు సంబరాలకు ఆహ్వానం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు)** :అమెరికా తెలుగు సంబరాలకు వరంగల్ వాసి పరంజ్యోతికి ఆహ్వానం అమెరికాలో ఈ నెల 4 మరియు 5 తేదీలలో జరగనున్న 8వ అమెరికా తెలుగు సంబరాలకు వరంగల్ జిల్లా దేశాయిపేట వాసి ఓయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.జెఎస్. పరంజ్యోతికి ఆహ్వానం అందింది తెలుగు సంబరాలలో ఆధునిక ప్రపంచం లో పిల్లల పెంపకం విధానం పిల్లల ఎదుగుదల అభివృద్ధికి ఉపయోగించే పద్ధతు లు వ్యూహాలు, అభ్యాసాలు సామాజిక నిబంధనలు, విలువలు ప్రవర్తనలు తెలుగు సంస్కృతిని గుండె నిండా పద సంపద గుణ సంపద జ్ఞాన సంపన్నులుగా ఆయుష్మ సంపన్నులుగా తీర్చిదిద్దే విధానాల పై బోధించడంతో పాటు క్రమశిక్షణ అంశాలపై ప్రసంగించనున్నట్లు డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి తెలిపారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు సంబంధించిన విద్యావేత్తలు, సినీ ప్రముఖులు సినీ రచయితలు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.జెఎస్ పరంజ్యోతి పాల్గొనడం పట్ల వివిధ పాఠశాల నిర్వాహకులు విద్యావేత్తలు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..

16

శుక్రవారం
4 జూలై 2025


# పెండింగ్ పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**నేటి సాక్షి :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా ట్రేడ్ లైసెన్స్ లేని వాణిజ్య భవనములకు ట్రేడ్ లైసెన్స్ ఇచ్చి, రెన్యువల్ లైసెన్స్ వారికి రెన్యువల్ అయ్యేలా, ప్రాపర్టీ టాక్స్ వార్డు వైస్ లిస్ట్ తీసి, వార్డు ఆఫీసర్స్ బిల్లు కలెక్టర్లు కు పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కు పట్టణములోని ప్రభుత్వ భవనాలకు ఉన్న ప్రాపర్టీ టాక్స్ లిస్ట్ తీసి పెండింగ్ ఉన్న వారందరికీ నోటీసులు పంపాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణ ప్రజలందరూ సకాలంలో ప్రాపర్టీ టాక్స్, వాటర్ యూసేజ్ చార్జెస్, ట్రేడ్ లైసెన్స్ అడ్వర్టైజ్మెంట్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సాంబయ్య, మాజిద్ ఖాన్, శంకర్, సంగీత్, ఎల్లయ్య, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు
- వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పొరుగు రాష్ట్రమైన చత్తీస్గఢ్ నుండి ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాలు మండలంలో గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు తిరుపతి రావు, పిఎస్ఐలు తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయంతో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హీరో సిటి డీలక్స్ టు వీలర్ బైక్, బజాజ్ ఆటోలో కన్నెబోయిన మల్లేష్ గొల్లగూడెం గ్రామం, వెంకటాపురం మండలం, నిమ్మల మనోజ్ కమలాపురం గ్రామం మంగపేట మండలం అను ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో 360 లీటర్ల గుడుంబా దొరికిందని, దాని విలువ సుమారు రూ. 1లక్షా, 44వేలు ఉంటుందని తెలిపారు. ఆటోను దానికి ఎస్కార్ట్ గా ఉపయోగించిన టు వీలర్ బైక్ ను సీజ్ చేసి పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. మండలం లోని గ్రామాలలో ఎవరైనా గుడుంబా అమ్మినా, తయారుచేసినా, వాళ్లకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# రోగ నిర్ధారణ పరీక్షల లక్ష్యాలను అధిగమించాలి



అరుంధతి పట్నాయక్ యం డీ (ఎన్ హెచ్ ఎం)



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, అదనపు కార్యదర్శి - అరుంధతి పట్నాయక్ యం డీ (ఎన్ హెచ్ ఎం) ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీ బి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ పై సమీక్షించారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యరాణి తో పాటు జిల్లా వైద్యశాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో 8 రకాల వ్యాధి కారకాల బారిన పడే వ్యాధిగ్రస్తుల సంఖ్య 2,04,979 మంది ఉన్నారని వారికి 3,794 మందికి జూన్ 3 నుండి రెండో విడత టిబి, మరియు 8 రకాల వ్యాధి గ్రాస్తులకి స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా హెల్త్ హబ్ గా పేరు గాంచిన జిల్లాలో టి బి, తదితర 8 రకాల వ్యాధులను నిర్మూలించుటకు జిల్లా వైద్యశాఖ కృషి చేస్తుందని, టీబీ రహిత జిల్లాగా మార్చుటకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటి లో నిర్వహించిన ఇంటి సోదాలపై వివరాలు




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ. కోయ ప్రవీణ్ ఐపీఎస్,. గారు. జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు 2025 జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులపై జారీ చేసిన అరెస్ట్ వారెంట్లను అమలు చేశారు. ఈ నిందితులు 1999 నుండి పరారీలో ఉండగా, వారు గత 20 సం. గా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూ బకర్ సిద్ధిక్ అమానుల్లా పేరుతో, మహమ్మద్ అలీ మంసూర్ పేరుతో నివసిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందిన తర్వాత, అన్నమయ్య జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి, రాయచోటిలోని కొత్తపల్లి మరియు మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను చట్టపరమైన విధానాల ప్రకారం శోధించారు. ఈ గృహశోధనలో భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయి, వీటిని ఉపయోగించి పేలుడు పరికరాలు తయారు చేయవచ్చును. ఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న వస్తువులు:ఫ్యూయల్ ఆయిల్తో కలిపిన అమ్మోనియం నైట్రేట్ ఇంప్రొవైజ్డ్ ఎక్స్ప్లోసివ్ స్లర్రీ ఎక్స్ప్లోసివ్ నైట్రో గ్లిసరిన్ అయ్యి ఉండవచ్చు) తో నిండి ఉండే బాంబు %-% 20 కేజీల లో మరొక అయ్యి ఉండవచ్చు ఒక బాక్స్ అయ్యి ఉండవచ్చు పొటాషియం నైట్రేట్ పొటాషియం క్లోరేట్ పొటాషియం పెర్మాంగనేట్ గన్ పౌడర్ డ్యాగర్ (పిచి కత్తి) కొడవళ్లు, పించిన ఆయుధాలు టైమర్ల కోసం గడియార యంత్రాలు పుల్ స్విచ్లు ప్రెషర్ స్విచ్లు స్పీడ్ కంట్రోలర్లు గ్యాస్ ట్యూబ్ అరెస్టర్లు పేలుళ్ల సమయంలో గాయాలకు ఉపయోగించే బాల్ బెరింగ్స్, నట్-బోల్టు మానిటరింగ్ కోసం బైనాక్యూలర్స్ వాకీ-టాకీలు రేడియో పరికరాలు అనేక మొబైల్ ఫోన్లు అనేక చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం డిజిటల్ స్టోరేజ్ పరికరాలు ముస్లిం సాహిత్యం భారతదేశంలోని నగరాల మ్యాపులు టైమింగ్ సర్క్యూట్ల మాన్యువల్స్ కోడింగ్ బుక్స్ ఆస్తి మరియు ప్రయాణ పత్రాలు హ్యాకింగ్ సాఫ్ట్వేర్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఈ ఇంటి శోధన సందర్భంగా, నిందితుల భార్యలు అయిన సైరా భాను (అబూ బకర్ సిద్ధిక్ భార్య షేక్ షమీం మహమ్మద్ అలీ భార్యలు) పోలీసులపై ప్రతిఘటన చేయడమే కాకుండా మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. పోలీసుల నిరంతర శ్రమతో ఇంటిని శోధించి పై విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి: సైరా భాను మరియు షమీం లను శోధనకు అడ్డుపడినందుకు మరియు మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్ కి పంపారు. వీరికి నిందితుల ఉగ్రచర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుంది. నిందితులపై గతంలో నమోదైన కేసులు: అబూ బకర్ సిద్ధిక్ 18): నాగూర్ మైలాడు .1297/1995పై కేసుతో కలిపారు చెన్నై చింతాద్రిపేట మదురై తిరుమంగళం 237/2011 %-% విస్తృతంగా ఉగ్రవాద, పేలుడు చట్టాలు వేలూరు .1/2013 %-% సామూహిక దాడులు, ఉగ్రవాద చట్టాల ప్రకారం కేసులు మహమ్మద్ అలీ మంసూర్ (19): చెన్నై ఎగ్మోర్ .1018/1999 %-% బాంబు అమరిక, పాంప్లెట్లతో కలిసి పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద బాంబు ఉంచడం ఈ కేసులు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించే ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. ఎగ్మోర్ ఘటన రోజు అనేక ఇతర బాంబులు కూడా వివిధ ప్రాంతాలలో (చెన్నై, త్రిచ్చి, కోయంబత్తూరు) పగులగొట్టబడ్డాయి. 1999లో కోచిన్-కుర్లా ఎక్స్ప్రెస్లో ఈ నిందితులు పేలుడు పదార్థాలను అక్రమంగా తరలించబోతుండగా, ఆ ట్రైన్లో అగ్ని ప్రమాదం జరిగింది. అవి కాసర్గోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు నిందితులు గత 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు గుర్తింపులతో నివసిస్తూ, స్థానికంగా వివాహాలు చేసుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసుల చొరవతో ఒక పెద్ద ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన బృందం: రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు. ఎస్బి సీఐ, సీఐ రాయచోటి అర్బన్ సీఐ రాయచోటి రూరల్ సీఐ సైబర్ సెల్ ఆర్ఐ సైబర్ సెల్ స్పెషల్ బ్రాంచ్ సీసీఎస్ సిబ్బంది ఇంకా ఇతర సహచర నిందితుల వివరాలు గుర్తించే పనిలో ఉన్నారు. మరిన్ని వివరాలు తర్వాత అడ్వైజరీలో తెలియ జేయబడతాయి అన్నమయ్య పోలీస్

# అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటిదొడ్డి మండలం తూర్పు తాండ గ్రామంలో దశబ్ద కాలం నుంచి అంగన్వాడీ కేంద్రం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. అంగన్వాడి భవనము లేక బాల్య విద్యార్థులు, ఆరుబయటే ఆడుకుంటున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కాస్త అక్షర జ్ఞానం నేర్పి, పౌష్టికాహారం అందించే వయసులో సరైన వసతులు లేకపోవడం దారుణమన్నారు. ఉన్నత అధికారులు, ప్రభుత్వం స్పందించి అంగన్వాడి భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ గా రుగ్వేద్ రెడ్డి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కో..ఆర్డినేటర్ గా రుగ్వేద్ రెడ్డిని నియమిస్తూ బాల్ మంచ్ రాష్ట్ర విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ ఛైర్మన్ డాక్టర్ జి.వి.హరి జీ తెలంగాణ జాతీయ సమన్వయ కర్త ఇంచార్జ్ డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. జె. రుగ్వేద్ రెడ్డి నియామకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఖరీఫ్ లో కరువు ఛాయలు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం రెండేళ్లుగా వర్షాలు లేక రైతులు సేద్యంపై ఆసక్తి చూపకపోవడంతో పాటు ఈ ఏడాదిలోని ఈ మాసం లో మరో పది రోజుల్లోపు వర్షాలు సమృద్ధిగా కురువకపోతే ఖరీఫ్ సాగు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు రైతులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఎదుట వాపోయారు. గురువారం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిల తో పాటు రైతులు, వైయస్సార్ కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డిని కలిసి రైతుల పరిస్థితులను వివరించారు.

# బూత్ లెవల్ ఆఫీసర్లదే కీలక పాత్ర

## ఆర్డీఓ ఉమారాణి.




**నేటి సాక్షి, నల్లబెల్లి, జులై 03:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో గురువారం నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఆధ్వర్యంలో ఇంటింటికి ఓటర్ లిస్ట్ సర్వే కొరకు( బి ఎల్ ఓ) బూత్ లెవెల్ ఆఫీసర్లకు ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషించేది బూత్ లెవెల్ ఆఫీసర్ లే అని అన్నారు. వారు పనిచేయు విధానం పట్ల పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్ రావు. సతీష్. తహశీల్దార్, ముప్పు కృష్ణ. మండల గిర్దావర్.లు కార్తీక్, ఛామంతి. తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
4 జూలై 2025


# కందిసాగు రైతులకు సర్కార్ ప్రోత్సాహం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కేంద్రం లో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి కంది సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రం లోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద రైతులకు ఉచిత కంది విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కంది సాగు ప్రోత్సహిం చేందుకు రైతులకు ప్రభుత్వం ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేస్తున్నదని చెప్పారు. హైదరాబాద్‌లో కొత్తగా ఆవిష్కరించిన కంది వంగడం దేశ పప్పుదినుసుల రంగంలో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కొత్తరకం కంది సాగుతో పంట దిగుబడులు పెరుగుతా యని, తద్వారా రైతులకు అధిక రాబడి వస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మేలు రకం, నాణ్యమైన విత్తనాలతో సాగు చేయడం వల్ల ఆ పంటలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. మోతాదుకు మించిన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పోలాలలో పంట మార్పిడితో, లాభదాయకమైన వివిధ రకాల పంటలను వేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించిన కంది సాగుతో రైతులకు అధిక లాభాలుంటాయని చెప్పారు. దిగుపడి పెరగడం వల్ల ఆదాయం అధికం వస్తుందన్నారు. కొత్తరకం కంది సాగుతో దిగుబడి పెరిగి రైతులు అదిక లాభాలు ఆర్జించవచ్చన్నారు. మార్కెట్ లో కందికి డిమాండ్ పెరుగుతోందని, అందుకు అనుగుణంగా కంది సాగు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ, ఒడిశా, కర్ణాటకలలో కొత్తరకం కంది వంగడంతో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా అద్భుత ఫలితాలు వచ్చాయని చెప్పారు. దీనికి పెట్టుబడితోపాటు ఎరువులు, నీటి వినియోగం తక్కువని, దిగుబడి ఎక్కువని చెప్పారు. ఏడాదికి మూడు పంటలు వేయవచ్చుని. రైతులు అధిక లాభాలు తెచ్చిపెట్టే కందిసాగుపై మక్కువ చూపాలని భాగ్యలక్ష్మి కోరారు. యన చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి,పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంధ్దిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణి చేసిన ఎంపి చామల



**నేటిసాక్షి,చేర్యాల :** చేర్యాల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పట్టణంలో ని కళ్యాణి గార్డెన్లో చేర్యాల కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల కు సంబంధించిన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ అధికారిక ప్రభుత్వ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి,జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకువచ్చినది అని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇల్లులు పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదవారి కళ్ళల్లో ఆనందం చూడటానికి ఎంత దూరమైన వెళ్తారని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ముందుకు వెళుతుంది అని, రాబోయే రోజుల్లో కూడా ఈ పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన పేదవారికి ఇస్తుందని నమ్మకంతో ప్రజలు ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన పేదవారిని గుర్తించి ఇండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి-గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భువనగిరిపార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, మండల, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వద్దు.. బట్ట సంచలే ముద్దు

## ఏవివి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగ రెడ్డి




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్లాస్టిక్ బ్యాగులు వద్దు గుడ్డ సంచులు మరియు టిఫిన్ బాక్స్ లే ముద్దు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి మరియు పోగ్రామ్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం 90 మైక్రాల కన్నా తక్కువ మందం గల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగ్స్ ను ఎప్పుడో బ్యాన్ చేసిందని కానీ ఇప్పటికీ అది చలామ- ణిలో ఉన్నాయని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణం ముఖ్యంగా కాలువలు, చెరువులు, నదులు కలుషిత మవుతున్నాయని అలాగే భూమి ఇతర జంతువులకు కూడా నష్టం వాటిల్లుతుందని, దీనికోసం ప్రతి ఒక్కరూ విధిగా బట్ట సంచులు మరియు ఇతర సామాగ్రి తీసుకెళ్లి ప్లాస్టిక్ బ్యాగులను వాడటం మానేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం నడుము బిగించాలని ముఖ్యంగా వాలంటీర్లను చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగ రెడ్డి మరియు కోడిమాల శ్రీనివాసరావు పోగ్రామ్ అధికారి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, సంజీవ, నవీన్, సంధ్య రాణి, రమాదేవి, శ్రీకాంత్, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్, క్రాంతి, సాత్విక్, చిరంజీవి మరియు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవారంగం బలోపేతంతోనే తిరుపతి అభివృద్ధి

## - ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం గురువారం ఉదయం కార్పోరేషన్ సమావేశమందిరంలో ఛైర్మన్ అయిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. వికసిత్ భారత్ 2047 నాటికి నియోజకవర్గం ఏవిధంగా ఏఏ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ ఛైర్మన్, కన్వీనర్, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పి-4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శకులదే కీలకమని ఆమె చెప్పారు. మార్గదర్శకులకు తోడు బంగారు కుటుంబీకులను సమావేశానికి ఆహ్వానించారు. దీంతో నేరుగా బంగారు కుటుంబ సభ్యుల ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తిరుపతి నియోజకవర్గంలో ఏడువేల మంది బంగారు కుటుంబాలను గుర్తించారు. స్వర్ణాంధ్ర 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్ణయించి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారు చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉందని ఆయన చెప్పారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్ గా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం, విజయవాడలకు ధీటుగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. తిరుపతిలో నూతన రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో పాటు త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణం పనులకు టెండర్స్ ను ప్రభుత్వం పిలవనున్నట్లు ఆయన చెప్పారు. పుణ్యక్షేత్రమే కాకుండా విద్యాకేంద్రంగా బాసిల్లుతున్న తిరుపతిలో ఐటి సెక్టార్ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనేది తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు. రేణిగుంట - చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో నిర్లక్ష్యం వద్దు

## కాగజ్ నగర్ సబ్ కలెక్టర్



**నేటి సాక్షి, ఆసిఫాబాద్‌ప్రతినిధి:** ఓటరు నమోదులో బీఎల్వోలు నిర్లక్ష్యం చేయొద్దని కాగజ్ నగర్‌సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పేర్కొన్నారు. గురువారం బెజ్జూరు మండల కేంద్రంలో తహసీల్దార్ రామ్మోహన్ రావు అధ్యక్షతన బీఎల్వోలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఇకనుండి ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. బీఎల్ఓలు కొత్తగా ఓటర్లను నమోదు చేయాలని, గ్రామంలో ఓటర్ జాబితాలో ఉన్నవారు చనిపోతే, ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించేందుకు అధికారులకు తెలుపాలని చెప్పారు. దీర్ఘకాలికంగా గ్రామాలను వదిలి వెళ్లిన వారు, విదేశీ పౌరసత్వం కలిగి ఉన్నవారు గుర్తించాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకునే సందర్భంలో ప్రతి ఒక్కరి నుంచి ఆధారాలు స్వీకరించాలన్నారు. ప్రతీ బీఎల్వో దగ్గర తమ బూత్ స్థాయి సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ భీమ్లా నాయక్, బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న మొహరం ఉత్సవాలు

## భక్తులతో కిటకిటలాడుతున్న పీర్ల మసీదులు..



**నేటి సాక్షి, దేవరకద్ర, జులై 3 :** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలలో మొహరం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి ఏడాది మొహరం వేడుకలను అత్యంత ఘనంగా సాంప్రదాయరీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆయా దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాల్లోని పలు గ్రామాలలో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు పీర్ల మసీదుల వద్ద ప్రతిష్టించిన పీర్లకు ఫాతెహాలు ఇచ్చి మాలీదలు పంచుతున్నారు. మొక్కుబడి గల భక్తులు వీరులపై ధట్టీలు కప్పుతున్నారు. దీంతో పీర్ల మసీదులు ప్రతిరోజు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దేవరకద్ర మండలంలోని పెద్దరాజమూర్, చౌదర్ పల్లి, జీన్గ రాల, ఇస్రంపల్లి, గోపన్ పల్లి, గద్దె గూడెం తదితర గ్రామాలలో పీర్లను ప్రతిష్టించి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# బాధితుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 3 :** హైదరాబాద్ ఏఐజి హాస్పటల్ లో మహబూబ్ నగర్ రూరల్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకుడు, మాజీ సర్పంచ్,మాజీ వైస్ ఎంపిపి రామేశ్వర్ రావు గుండె సంబంధిత శస్త్ర చికిత్స పూర్తిచేసుకుని చికిత్సపొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి రామేశ్వర్ రావ్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను మాజీ ఎమ్మెల్యే కోరారు.

# పకడ్బందీ గా పారిశుద్ధ్యం



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 ప్రణాళికలో భాగంగా గురువారం కోరుట్ల పురపాలక సంఘంలో కమిషనర్ రవీందర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అందులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా ప్రత్యేక పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని మరియు ప్రజలకి తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించాలని, హోమ్ కంపోస్టింగ్ మరియు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు వర్షపు నీరు ఆగిన గుంతలని గుర్తించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చాలని చెప్పడం జరిగింది. మరియు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, లక్ష్మి , టీ.పి.స్ రమ్య, ఆర్.ఐ క్రాంతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.